అనుదినం.. జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మేడే శుభాకాంక్షలు
ప్రత్యేక సంచిక

శ్రామిక విప్లవం

- కార్మికోద్యమ అమరుల జ్ఞాపిక అరుణ పతాకం
- ప్రపంచ కార్మికుల ఐక్య పోరాటాల ఫలితమే
- మేడే వేడుకలకు నాంది
- శ్రామికవాడల్లో రెపరెపలాడనున్న ఎర్రజెండాలు

నవతెలంగాణ-నిజామాబాద్



సంపద సృష్టికర్తలు.. తమ చెమట చుక్కలను ధారపోసి వస్తువును ఉత్పత్తి చేసే శ్రామికులు. యంత్రాలతో సమానంగా శ్రమించే శక్తి జీవులు. వారి శ్రమే వస్తువుకు రూపం. వారి కష్టమే సంపదకు ప్రతిరూపం. ఖర్ఖానైనా, కార్మాగారామైనా, పరిశ్రమైనా, కార్యాలయమై నా తమ శ్రమతో సంస్థను నిలబెట్టే కష్టజీవులే కార్మికులు. యాజమాని, సంస్థ ఎదుగుదల కోసం గొడ్డు చాకిరి చేస్తారు. గంటల తరబడి తమ సత్తువను ధారపోసి తిండి గింజలు కోసం ఎదురు చూశారు. పెట్టుబడిదారుడి చేతుల్లో శ్రమ దోపిడీకి గురయ్యారు. ఈ క్రమంలోనే కార్మికుల గుండెల్లో అగ్ని రాజుకుంది. హక్కుల కోసం పోరాడేందుకు కార్మిక లోకం ఒక్కటైంది. కొందరితో మొదలైన ఉద్యమం.. కొట్లాది కార్మికులను ఐక్యం చేసింది. ఒక దేశంలో ప్రారంభమైన పోరాటం ప్రపంచం మొత్తం వ్యాప్తించింది. కార్మికుల అమరత్వం, విరోచిత పోరాటాలతో కార్మిక లోకం హక్కులను సాధించింది. ఆ పోరాట ఫలితమే మే డే ఉత్సవం. నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో కార్మికవర్గం 138వ సారి కార్మిక దినోత్సవం నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. పరిశ్రమల్లో, నగరాల్లో, అసంఘటిత రంగంలోని కార్మికులు వాడవాడలా జెండా ఎగరేసేందుకు సిద్ధమయ్యారు.

మేడే సాక్షిగా బిజెపిని గద్దెదించండి

- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్

నవతెలంగాణ-కామారెడ్డి



కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న హక్కులను హరించి వేస్తుందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ విమర్శించారు. మేడేను పురస్కరించుకుని నవతెలంగాణతో మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన పది సంవత్సరాల్లో కార్మికుల హక్కులను ఒకటి ఒకటిగా తొలగిస్తుందన్నారు. విదేశీ బడా కార్పొరేట్లకు ఆర్థిక ప్రయోజనం చేయడానికి కార్మిక చట్టాలను సవరించిందని తెలిపారు. స్వాతంత్రోద్యమ కాలంలోనే కార్మికవర్గం తెల్లదొరలతో పోరాడి సాధించుకున్న సమిష్టి బేరాసారాల హక్కును, సమ్మె హక్కును, ప్రాథమిక హక్కులను నాలుగు లేబర్ కోర్స్ పేరుతో రద్దు చేసిందని వివరించారు. కేంద్రం ఎనిమిది గంటల పనిదినాన్ని రద్దుచేసి 12 గంటల పని దినాన్ని ప్రవేశపెట్టి యజమానులకు మేలు చేయాలని చూస్తుందని, కార్మికులకు పనిభారం, పని గంటల పెరుగుదలను పెంచి విదేశీ పెట్టుబడిదారులకు సైతం రెడ్ కార్పొరేట్ వేస్తుందని అన్నారు. ఇలాంటి కార్మిక వ్యతిరేక బిజెపి పార్టీని మేడే సాక్షిగా గద్దెనించాలని ఆయన పిలుపునిచ్చారు. మనదేశంలో కార్మికుల దుస్థితి పాలకవర్గాల నేతృత్వం పోకడలను గమనిస్తే మళ్లీ మేడే ఆవిర్భావం నాటి పోరాటం చేయాల్సి వస్తుందా? అనే అనుమానం కలుగుతుందని అన్నారు. బిజెపి పార్టీ మళ్ళీ మూడోసారి అధికారంలోకి వస్తే అలాంటి పరిస్థితి రాబోతుందని కార్మికులు ఇప్పటికైనా గమనించి కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటాలు ముందుకు రావాలని తెలిపారు. మోడీ సర్కార్ ఈ పది సంవత్సరాల్లో పాలనలో కార్మిక హక్కులన్నింటిని హరించివేసి భూటకపు వాగ్దానాలతో పార్లమెంటు ఎన్నికల్లో గెలవడానికి కుల, మత ఘర్షణలకు తావిచ్చి కార్మికుల మధ్య అనైక్యతను చేకూర్చాలని చూస్తుందని, దీనిని కార్మికులు గమనించి ఐక్య పోరాటాలకు మేడే సాక్షిగా సిద్ధం కావాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు.

కార్మికుల హక్కులను కాలరాసిన ప్రభుత్వాలు

- కార్మిక సంఘ నాయకులు కుమారస్వామి

నవతెలంగాణ-బోధన్



కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఎన్ఎస్ఎఫ్ కార్మిక సంఘం నాయకులు కుమారస్వామి అన్నారు. మేడే సందర్భంగా ఆయన కార్మికుల సమస్యలను వివరించారు. అనేక పోరాటాలతో ఎనిమిది గంటలు పని, ఉద్యోగ భద్రత లాంటివి ఎన్నో సాధించుకుంటే స్వాతంత్ర్యం అనంతరం ప్రైవేటుగా ఉన్న వాటిని ప్రభుత్వపరంగా చేయడానికి కూడా ఎన్నో పోరాటాలు చేసి తమ హక్కుల్ని భద్రపరుచుకున్నారని అన్నారు. కాలక్రమేణా పెట్టుబడుదారీ వ్యవస్థ మళ్లీ పుంజుకొని ఉన్న ఉద్యోగ భద్రత తీసేసి కార్మిక చట్టాలను గురించి ఇవాళ కార్మికులు పూర్తిగా నిర్వీర్యం చేయబడ్డారు. కనీసం సాధించుకున్న హక్కుల్ని ఒక 100 సంవత్సరాలైనా కాపాడుకోలేక ఇవాళ పెట్టుబడిదారుడికి పూర్తిగా బానిసలుగా మళ్లీ మారాల్సి వచ్చిందన్నారు. వేతనాలు కూడా తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇవాళ రాజకీయ పరిస్థితులు చూసినా కూడా ప్రతి రాజకీయ నాయకుడు ఒక పెట్టుబడుదారుడుగా మారి ఇవాళ శ్రామిక వర్గాన్ని పూర్తిగా దోచుకతింటున్నారని దుయ్యబట్టారు. ఈ మేడే స్ఫూర్తిగా మళ్లీ కార్మికవర్గం పోరాట పంథా ఎంచుకోవసిన అవసరం ఉందన్నారు.

శ్రామిక విప్లవం...

నవతెలంగాణ-నిజామాబాద్



గనుల్లో, కర్మగారాల్లో పని చేస్తూ యాజమా నుల చేతుల్లో బంధీగా శ్రమ దోపిడీకి గురవుతూ రాత్రి పగలుకు తేడా లేకుండా రోజుకు 12 గంటల నుంచి 16 గంటల పాటు తమ సత్తువను ధారపోస్తూ అలసిసోలసి పోయిన కార్మికుల గుండెల్లో రగిలిన బాధ ఎగిసి ఉప్పెనాల ఉద్భంచి పోరుబాట పట్టింది. వందలాది మందితో ప్రారంభమైన ఉద్య మం ప్రపంచ కార్మికులను తట్టిలేపింది. లక్షాలది కార్మికులను ఐక్యం చేసి 8 గంటల పనిదినం విధా నాన్ని అమలు చేయాలన్న నినాదంతో కంపెనీల యాజమా న్యాల, ప్రభుత్వాల గుండెల్లో గుబులు పుట్టేలా ప్రదర్శనలు, బహిరంగ సభ ప్రసంగాలు చేపట్టారు. ప్రస్తుతం అగ్రరాజ్యమైన అమెరిక లోని షికాగోనగర్ హే మార్కెట్ ప్రాంతంలో నాలుగు రోజులు పాటు జరిగిన ఉద్యమంలో అసువులు బాసిన కార్మికుల స్మారకార్థం .మే 1న ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

1886లో అమెరికా దేశంలోని చికాగో నగరంలో హె మార్కెట్ వద్ద కార్మికులు 12 గంటల పనిదినానికి వ్యతిరేకంగా మొదట ఉద్యమం చేపట్టారు. ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని పిడికెలెత్తారు. కార్మికులు చేస్తున్న విరోచిత సమ్మెను అణిచివేసేందుకు నాటి పాలక ప్రభుత్వం కార్మికులపై కాల్పులకు తెగబడింది. ఈ కాల్పుల్లో ఏడుగురు కార్మికులు తమ ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది కార్మికుల రక్తం చిందింది. ఈ సంఘటనపై ప్రపంచవ్యాప్తంగా కార్మికులలో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ పోరాట స్ఫూర్తిని ప్రతియేడాది స్మరించుకు నేందుకు, నాటి కార్మికుల త్యాగాలను గుర్తు చేసేందుకు మే1వ తేదీన అంతర్జాతీయ కార్మిక దినోత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

కేంద్రంలో మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. కార్మిక చట్టాలను రద్దు చేసి పని గంటలను 8 నుంచి 12 గంటలకు పెంచింది. సంఘం పెట్టుకునే హక్కును, సమ్మె చేసే హక్కులను రద్దు చేసింది. 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చింది. ఫలితంగా కార్మికులు తీవ్రమైన శ్రమ దోపిడీకి గురవుతున్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో బడా బడా షాపింగ్ మాల్స్‌లో, ఆసుపత్రుల్లో ఇష్టారీతిన పని చేయిస్తున్నారు. పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించడం లేదు. కనీస వేతనాలు అమలు చేయడం లేదు. ఇక జిల్లాలో మెజార్టీగా ఉన్న బీడీ రంగం కార్మికులకు ఉపాధి దొరకడం గగనమయ్యింది. రెండు జిల్లాల్లో కలిపి సుమారు రెండున్నర లక్షల మంది బీడీ కార్మికులున్నారు. కానీ వీరికి నెలకు 15 రోజులు కూడా పని దొరకడం లేదు. పీఎఫ్, ఈఎస్ఐ అమలు జరగడం లేదు. ఏమైనా అంటే బీడీ రంగం నష్టాల్లో ఉందని, మేమేం చేయాలని ఌ ం జ వ ా న ం ల ం తప్పించుకుంటున్నారు. బీడీ రంగంపై ఆంక్షలు విధిస్తున్న కేంద్ర సర్కారు.. ఈ కార్మికలకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపడం లేదు. ఇక స్కీం వర్కర్లుగా పని చేస్తున్న ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికుల పరిస్థితి కూడా అలానే ఉంది. కనీస వేతనాలు అమలు జరగడం లేదు. వెట్టిచాకిరీకి కేరాఫ్ అడ్రస్‌గా మారారు. తీవ్రమైన పని ఒత్తిడి కల్పిస్తున్నారు. ఇదేంటి అంటే ఇష్టం ఉంటే జాబ్‌కు రా లేకపోతే ఇంట్లో కూర్చో అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. అన్ని రంగాల్లో కాంట్రాక్ట్ విధానం ప్రోత్సహిస్తూ కార్మికులకు దక్కాల్సిన కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. నిజామాబాద్‌లోని బోధన్ షుగర్ ఫ్యాక్టరీలో పని చేసిన కార్మికులకు.. ఇప్పటి వరకు వారికి దక్కాల్సిన ఆర్థిక సహకారాలు అందజేయలేదు. ఇక నిర్మాణ రంగం, ఎలక్ట్రిషియన్ తదితర రంగాల్లో ఉపాధి లేక గల్ఫ్‌బాట పడుతున్నారు. ఆటో, హమాలీ, రవాణ రంగాల్లోనూ ఉపాధి దొరకడం లేదు. ఈ మేడే స్ఫూర్తితో కార్మిక రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించేందుకు కార్మిక సంఘాలు సిద్ధమవుతున్నాయి.

పత్తి పరిశ్రమల్లో కార్మికులకు ఉపాధి కరువు

- జంబో మిషన్ల ఏర్పాటే కారణం
- అమలు కాని కార్మిక చట్టాలు
- ఇబ్బందుల్లో పత్తి కార్మికులు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో భారీ సంఖ్యలో పత్తి పరిశ్రమలున్నాయి. ఒకప్పుడు 20 నుంచి 25 వరకు పత్తి పరిశ్రమలు కొనసాగేవి. వీటిలో దాదాపు 3,000 మంది వరకు కూలీలకు ఉపాధి లభించేది. ప్రస్తుతం పరిశ్రమల్లో మార్పులు తీసుకువచ్చారు. పెద్దపెద్ద జంబో పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని కూలీల సంఖ్య పూర్తిగా తగ్గించారు. అప్పట్లో 3,000 మందికి ఉపాధి లభిస్తే ప్రస్తుతం 300 మందికి కూడా ఉపాధి లభించని పరిస్థితి నెలకొంది. మద్నూర్ మార్కెట్ పరిధిలో గల పత్తి పరిశ్రమల్లో ఏండ్ల తరబడి కూలి పని చేసే కార్మికులకు ప్రావిడెంట్ లేదు. పర్మినెంట్ ఉద్యోగమూ లేదు. పరిశ్రమల్లో పనులు చేస్తూ ప్రమాదవశాత్తు ప్రమాదాల్లో చిక్కుకొని కాళ్లు చేతులు పోగొట్టుకున్న వారు కొందరైతే.. అనుకోకుండా చనిపోతే పత్తా లేకుండా పరిశ్రమల యజమానులు బయటకు నొక్కకుండా కార్మికులకు అన్యాయం చేస్తూ కప్పిపుచ్చుతున్న ఘటనలు





లేకపోలేదు.

మద్నూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో పత్తి పరిశ్రమలు దాదాపు 1975 నుంచి ఒక్కొక్కటిగా ప్రారంభమై కొనసాగుతున్నాయి. ఇలాంటి పరిశ్రమల్లో పనిచేసే వివిధ రంగాల కార్మికులకు కార్మిక చట్టాలు అమలు కావడం లేదు. అందులో భాగంగా పీఎఫ్, ఈఎస్ఐ వంటివాటికి నోచుకోవడం లేదు. చట్టం ప్రకారం కూలి ధర లభించడం లేదు. ఎన్నో కార్మిక సంఘాలు ఉన్నా.. పత్తి పరిశ్రమల యజమాన్యాలు ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా నడుస్తోంది. పని దినాన్ని కల్పించకుండా సరైన కూలీ ధర అందించకుండా ఇష్టం వచ్చిన రీతిలో కార్మికుల శ్రమను పత్తి యాజమాన్యాలు దోచుకుంటున్నాయి. ఈ సంవత్సరం కొన్ని పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగి చేతులు విరిగిన ఘటనలు లేకపోలేదు.

మార్కెట్ పరిధిలోని ఒక పత్తి పరిశ్రమల్లో మహారాష్ట్రకు చెందిన ఒక కూలికి ప్రమాదం జరిగి చెయ్యి విరిగింది. అయినప్పటికీ లేబర్ కమిషనర్ ఆ కూలీకి ఎలాంటి న్యాయం చెయ్యలేరని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇదొక్కటే ఘటన కాకుండా ఇలాంటివి ఎన్నో జరుగుతున్నా.. వెలుగులోకి రావడం లేదు. ప్రతి సంవత్సరం కార్మిక దినోత్సవం మేడేగా జరుపుకుంటాం. ఈ నేపథ్యంలో పత్తి పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు కార్మిక సంఘాలు గానీ, సంబంధిత శాఖ అధికారులు గానీ న్యాయం చేయాలని కోరుతున్నారు.

మేడే స్ఫూర్తితో బీజేపీ ప్రభుత్వ కార్మిక హక్కులపై దాడిని తిప్పికొట్టండి

- సీఐటీయూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కేంద్ర బీజేపీ చేస్తున్న కార్మిక హక్కులపై దాడిని మేడే స్ఫూర్తితో తిప్పి కొట్టాలని సిఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. సిఐటియూ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసి సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలోని ఉన్న కార్మిక వర్గంపై రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దాడి తీవ్రతరం చేసిందని అన్నారు. ఈ దేశంలో కొంతమంది పెట్టుబడుదారుల స్వలాభం కోసం దేశ సంపదను కార్మికవర్గ శ్రమను దోచిపెడుతుందని, ఈ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయకుండా కులం, మతం, ప్రాంతం, జాతీయత పేరుమీద కార్మికవర్గాన్ని విచిన్నం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికవర్గ హక్కులను కాలరాసి కట్టు బానిసలు చేసి పెట్టుబడుదారి వర్గానికి దోచుకునే విధంగా సులభం చేసిందని తెలిపారు. చికాగో నగర మేడే స్ఫూర్తితో పోరాడి



మాట్లాడుతున్న నూర్జహాన్

సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను 12 గంటలకు పెంచిందని, సమ్మె చేసే హక్కు లేకుండా చేసిందని, కనీస వేతనాలు ఉద్యోగ భద్రత ఇవేవీ లేకుండా చేసిందని అన్నారు. పెట్టుబడుదారులకు పన్నులు తగ్గించి జిఎస్టి పేరుతో సామాన్య ప్రజలపైన భారాలు మోపుతుందని అన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్ర స్థాయికి చేరిందని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉపాధి అవకాశాలు లేకుండా చేసిందని, ఇది దేశాన్ని గందరగోళానికి గురిచేస్తుందని అన్నారు. భవిష్యత్తులో మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణతోపాటు రాజ్యాంగాన్ని దేశాన్ని కాపాడుకోవడానికి కార్మిక వర్గం పోరాటాల్లోకి రావాలని ఆన్నారు. నిజామాబాద్ జిల్లాలో వాడవాడల్లో జెండాలు ఆవిష్కరించాలని, మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని అన్నారు. సమావేశంలో లక్ష్మీ మౌనిక, మమత, చంద్రకళ, లక్ష్మి, జయ పాల్గొన్నారు.

18 గంటల పనికి వ్యతిరేకంగా చేసిన పోరాటమే మే డే

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



18 గంటల పనిని వ్యతిరేకిస్తూ చేసిన పోరాటమే 'మే డే' అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. మేడే సందర్భంగా నవతెలంగాణ దినపత్రికతో ఆయన మాట్లాడు తూ 1886 వ సంవత్సరం అమెరికా దేశంలోని చికాగో నగరంలో 18 గంటల పనిని వ్యతిరేకిస్తూ 8 గంటల పని కావాలని కోరుతూ ఆనాటి అమెరికా పాలక ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ కార్మికులు ఉద్యమించారు. ఈ ఉద్యమంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో వందలాది మంది చనిపోగా ఆనాటి నుండి నేటికీ దేశంలో పేద ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపైన సిపిఐ రాజీలేని పోరాటాల నిర్వహిస్తున్నాం. పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా, మతం పేరుతో మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఓట్లు దండు కుంటున్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లు బిజెపికి తగిన బుద్ధి చెప్పి ఇండియా కూటమికే పట్టం కడతారని ఆశిస్తున్నాం.

సీఐటీయూ అవిశ్రాంత పోరు

- కార్మికుల హక్కులకు ఐక్య ఉద్యమం
- అనేక కార్మిక విజయాలు

నవతెలంగాణ-కామారెడ్డి

అసంఘటిత కార్మికుల కోసం సిఐటియు అవిశ్రాంత పోరాటాలు చేస్తూనే ఉంది. ఇందులో ఎవరికి ఏ సమస్య వచ్చినా.. సిఐటియు ముందుండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే ఉంది.

అందులో భాగంగా కామారెడ్డి జిల్లాలో మార్చి 7న మున్నూరు కాపు కళ్యాణ మండపం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే కామారెడ్డి జిల్లాలోని 24 మండలాల నుంచి 1800 మంది మధ్యాహ్న భోజన కార్మికులు తమ 6 నెలల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఇవి రెండే కాక ఇలాంటివెన్నో కార్యక్రమాలను కార్మికుల కోసం నిర్వహించారు.



మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

మున్సిపల్ కార్మికులకు వారి వేతనాలలో పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కట్టవుతున్నా.. డబ్బులు కార్మికుల ఖాతాల్లో జమ కావడం లేదని మున్సిపల్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 36 నెలలుగా మున్సిపల్ కార్మికులకు చెందిన పిఎఫ్ డబ్బులు ఖాతాల్లో జమ చేయడం లేదు. కార్మికులకు కేటగిరీల వారిగా వేతనాలు అమలు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని, అధికారుల వేధింపులు అరికట్టాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే తక్షణమే చెల్లించాలని మున్సిపల్ నాయకులు కోరుతున్నారు.

బట్టీల్లో మగ్గుతున్న బతుకులు

- ఇటుకబట్టీల్లో వెట్టి చాకిర్లో మగ్గుతున్న బాల్యం
- కూలీలకు హక్కులు కల్పించాలి

నవతెలంగాణ-రామారెడ్డి



రెక్కడితే గానీ డొక్కాడని కూలీ బతుకులు. ఎండనక వాననక, రెక్కలు ముక్కలు చేసుకుని పనిచేస్తున్న ఇటుక బట్టి కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు.

కామారెడ్డి జిల్లాలో 200కు పైన ఇటుక బట్టీలు నడుస్తున్నాయి. వీటిలో ఒరిస్సా, మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ వలస కార్మికులు ఎక్కువగా పని చేస్తున్నారు. వీరు అక్టోబర్ నుంచి మే నెల వరకు 8 నెలలు ఇటుకలు కోసి పనిచేస్తుంటారు. ఉదయం 4 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు పనిచేస్తుంటారు. 8 గంటల పని చేయవలసిన కార్మికులు బట్టీల్లో రోజువారీగా 2 నుంచి 4 గంటలు అధికంగా పని చేస్తున్నారు. అక్టోబర్లో రూ 20.నుంచి 30 వేలు అడ్వాన్స్ ఇచ్చి భార్యాభర్తలను తీసుకువచ్చి, నెలకు రూ 6 నుంచి 8 వేలు ఖర్చులకు అందజేస్తున్నారు. ఇటుక కోసి, ఎండబెట్టి, బట్టి కేసి, కాల్చి బట్టి యజమానికి అందిస్తే, ఇటుకకు రూ.ఒకటి చొప్పున లెక్క కట్టి కూలీ అందిస్తుంటే, మార్కెట్లో రూ.7 నుంచి 8 రూపాయలకు ఒక ఇటుకను విక్రయిస్తున్నారు. దీనిని బట్టి శ్రమదోపిడీ ఎంత జరుగుతుందో తెలుస్తుంది. కూలీలకు ఎలాంటి బీమా సౌకర్యం లేకపోవడం, లేబర్ అధికారులు మామూలుగా తీసుకోవడం కూలీలకు శాపంగా మారుతుంది. నివాసానికి పని ప్రదేశంలోనే పూరి గుడిసెలు, మహిళలకు స్నానాల గదులు లేక, మరుగుదొడ్లు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఒక సంవత్సరం పిల్లల నుండి పది సంవత్సరాల పిల్లల వరకు తల్లిదండ్రులతోనే ఉండటం, పౌష్టికాహారం అందకపో వడం, విద్య అందకపోవడంతో పిల్లల బతుకులు బట్టిలో పొగజూరుతున్నాయి. సొంత రాష్ట్రంలో వ్యవసాయం చేయడానికి భూగర్భ జలాలు లేక వలస వస్తే, శ్రమ దోపిడీ జరుగుతుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పిస్తూ, పనికి తగిన వేతనాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

ప్రభుత్వం సహకరించాలి

కళావతి, వలస కూలీ మహారాష్ట్ర



భార్యాభర్తలం ఇద్దరం 8 నెలలు రెక్కలు ముక్కలుగా చేసుకొని పని చేస్తే నెలకు రూ.8 వేల వరకు ఒక్కొక్కరికి కూలి పడుతోంది. రోజు కూలి రూ.300లోపు చెల్లించడం శ్రమ దోపిడీ చేయడమే. మా గ్రామంలో పనిచేసుకుందామంటే భూగర్భ జలాలు లేక, పంటలు పండక డబ్బు కోసం వలస వస్తే 8 నెలలు కష్టించి కుటుంబాన్ని పోషించుకోవడం తప్ప, ఒక రూపాయి కూడా పొదుపు చేయలేకపోతున్నాం. గవర్నమెంట్ స్పందించి మాలాంటి పేద ప్రజలకు సహకరించాలని కోరుతున్నాం.

పిల్లలూ మాతోనే



పిల్లలు మాతోనే ఇటుక బట్టీల్లో ఉంటున్నారు. వారికి విద్య, పౌష్టికాహారం అందటం లేదు. ప్రమాదం జరిగితే బీమా సౌకర్యం లేక కుటుంబం వీధిన పడుతోంది. ఎండైనా వానైనా పూరి గుడిసెలోనే భార్యాపిల్లలతో జీవించాలి. ప్రభుత్వాలు స్పందించి న్యాయం చేయాలి.

- బాలకృష్ణ

కనీస వేతనాలు కరువు

- సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్

నవతెలంగాణ-బోధన్



దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 సంవత్సరాలు గడుస్తున్నా.. ఇప్పటికీ కార్మికులకు కనీస వేతనం అందడం లేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ అన్నారు. మేడే సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన పలు వివరాలు వెల్లడించారు. ఈ దేశంలోని కార్మికుల శ్రమ ద్వారా దేశ సంపద సృష్టించబడుతుందని, కార్పొరేట్ల వల్ల కాదని అన్నారు. స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్నా.. కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, మౌలిక వసతులు కోసం ఇంకా కార్మికులు పోరాటాలు చేయవలసి రావడం ఈ దేశ దౌర్భాగ్యమని అన్నారు. ప్రజలను పాలించే నాయకులు దేశ సంపదను కొల్లగొడుతున్నారు తప్ప చిత్తశుద్ధితో తమను ఎన్నుకున్న ప్రజల కోసం సంపదకు కేంద్రమైన కార్మిక వర్గం కోసం, రైతుల కోసం కృషి చేయడం లేదన్నారు. వీరి పాలనలో పెట్టుబడిదారులు వేల కోట్లకు పడగలెత్తుతుంటే కార్మికుడు మాత్రం చితికిన బతుకుతో జీవితాన్ని గడుపుతున్నాడని పేర్కొన్నారు. ఈ దేశంలో కార్మికవర్గ రాజ్యం ఏర్పడినప్పుడే ఈ దేశ ప్రజలు సుసంపన్నమైన జీవితాలను గడుపుతారని అన్నారు. నరేంద్రమోడీ పాలనలో కార్మిక చట్టాలు కార్పొరేట్ల కనుకూలంగా మార్చబడ్డాయని అన్నారు. ఉద్యోగ భద్రత లేదని, కనీస వేతనాలు లేవని, కులమత వైశామ్యాలు పెరిగాయని, దేశ సంపద కొల్లగొట్టబడిందని, రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అన్నారు.

కనీస వేతనం, భద్రత కల్పించాలి

- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



కనీస వేతనం, సామాజిక భద్రత కల్పించాలి. మేడే సందర్భంగా నవతెలంగాణ దినపత్రికతో మాటాడుతూ కనీస వేతనం, సామాజిక భద్రత, పనిగంటల తగ్గింపు జరిగినప్పుడే కార్మికులకు న్యాయం జరుగుతుంది. కార్మికుల పనిని గుర్తించి పనిచేసే విధానానికి తగినంతగా కనీస వేతనాన్ని అమలు చేయాలి. కార్మికుడు ఏ సంస్థలో అయితే పని చేస్తారో ఆ సంస్థ వారు ఆ కార్మికుడికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. సమాజంలో జీవనం కొనసాగించడానికి కార్మికుడికి సామాజిక భద్రత కల్పించాలి. కార్మికుడు పని చేసే చోట 8 గంటల పని దినంకోసం ఎంతో పోరాటం చేసి తీసుకువస్తే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని దినాన్ని చేసింది పనిగంటలను తగ్గించాలి.

8 గంటల పని రద్దుకు బీజేపీ కుట్ర

- ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



నరేంద్రమోడీ ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని రద్దుచేసి, 12 గంటల పని నిబంధనను తీసుకువచ్చింది. 138 సంవత్సరాల క్రితం అమెరికా దేశంలో చికాగో నగరంలో పెట్టుబడిదారీ విధానానికి వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా 8 గంటల పని కోసం కార్మిక వర్గం మహత్తర పోరాటం చేసింది. ఆ పోరాటాల ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు 8 గంటల పనిదినం అమలైంది. కానీ నరేంద్రమోడీ ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని రద్దుచేసి 12 గంటల పని నిబంధనను తీసుకొచ్చింది. మేడే సందర్భంగా నవతెలంగాణ దినపత్రికతో మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్న మొత్తం 44 చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చింది. కార్మికులను బానిసత్వంలోకి తీసుకొస్తుందని, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. కానీ కార్మికులకు కనీస వేతనాలు అందించడంలో పాలకవర్గాలు తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. 8 గంటల పనివిధానం కోసం, కార్మికుల హక్కుల కోసం, కనీస వేతనాలు అమలు కోసం, మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి. కార్మిక లోకం మేడేను జయప్రదం చేయాలి.

c
m
y
k

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-భిక్కనూర్

అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా పాఠశాలలో గుర్తించిన పనులను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కూలీలకు షేర్ నెట్, తాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రతిరోజు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీవో రాధిక, కార్యదర్శి లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టవలసిన పనులలో నాణ్యత పాటించాలని పాఠశాలలు ప్రారంభమయ్యే వరకు గుర్తించిన పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంతో పాటు అంబారిపేట, ముత్యంపేట్, సంగమేశ్వర్ గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో పదో తరగతి మొత్తం విద్యార్థులు 457 మంది పరీక్షలు రాయగా అందులో 450 మంది విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో ఎల్లయ్య మంగళవారం తెలిపారు. దోమకొండ జడ్పీహెచ్‌యస్ బాలుర పాఠశాలలో 81 మంది విద్యార్థులకు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో శ్రీశాంత్ 10/10 జీపీఏ సాధించారని హెచ్ఎం రాధ లక్ష్మి తెలిపారు. దోమకొండ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 82 మంది విద్యార్థినీలకు 81 మంది ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో ఫస్ట్ మార్కులు సాధించిన విద్యార్థిని రోహిణి 10/10 జీపీఏ సాధించారని హెచ్ఎం శరత్ కుమార్ తెలిపారు. దోమకొండ తెలంగాణ రాష్ట్ర వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో 79 మంది వందశాతం విద్యార్థులు పాసయ్యారు. పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీలు నవ్యశ్రీ, 10 జీపీఏ సంధ్య 10 జీపీఏ మార్కులు సాధించారని హెచ్ఎం తెలిపారు.

వీరన్నగుట్టలో బోనాల పండుగ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలో మంగళవారం రేణుక ఎల్లమ్మ బోనాలను గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గౌడశెట్టిలు, బైండ్ల వారితో సాంప్రదాయమైన పద్ధతుల్లో గౌడ సంఘం ఈ పండుగ వేడుకలు నిర్వహించారు. మహిళలు ప్రతి ఇంటి నుంచి బోనాల ఎత్తుకొని గ్రామంలోని ప్రధాన వీధుల ఊరేగింపుగా ఆలయ ప్రాంగణంలో వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వీఆర్ఎస్ డబ్బులతో బీఎస్ఎన్ఎల్‌లో 4జీ, 5జీ సేవలు అందేవి

- ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ ఈవిఎల్ నారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



ఈవీఎల్ నారాయణ

కేంద్ర ప్రభుత్వం బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు వీఆర్ఏస్ ఇవ్వకుండా, ఆ డబ్బులతోనే బీఎస్ఎన్ఎల్ నెట్వర్క్‌లో ఫోర్ జీ, ఫైవ్ జీ సిగ్నల్స్ ని అందించి దేశంలోనే నంబర్ వన్ పొజిషన్లో ఉంటు ప్రజలకు అతి తక్కువ నెల వారి రీఛార్జిలతో నెట్వర్క్ సమస్యలు రాకుండా ఉండేది. నవ తెలంగాణ తెలుగు దినపత్రికతో మేడే సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ సంస్థలో పనిచేస్తున్న 80 వేల మందిని వీఆర్ఎస్‌లో తొలగించడంతో నిజామాబాద్ జిల్లాలో 250 మంది ఉద్యోగం కోల్పోయారు. ఆ డబ్బులతోనే బిఎస్ఎన్ఎల్ సంస్థను ఇంకా ముందుకు తీసుకెళ్లే అవకాశాలు ఉన్నాయి. బీఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ను జియో సంస్థకు లాభం చేకూర్చే విధంగాను అంబానీ ఆదానీల కోసమే ఈ పనికి పూనుకున్నారు. ఆ పనిలో భాగంగానే ఉద్యోగులను తొలగించారు. కరోనా పేరుతో నాలుగు డీఏలు పెన్షనర్ల కు ఇవ్వమని కోర్టు చెప్పినప్పటికీ మోడీ ప్రభుత్వం నేటికీ చెల్లించలేదు. దానికి తోడు ఎక్స్గ్రేషియా ఇస్తూ ఇన్కమ్ టాక్స్ కింద పన్నులు వసూలు చేశారు. రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులకు ఇన్కమ్ టాక్స్ నిబంధనలు తీసి వేయాలి. 2014లో అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఐటి స్లాబ్‌ను పెంచి 10 సంవత్సరాల అయినా ఇప్ప టికే అమలు చేయలేదు. చిన్న ఉద్యోగుల సైతం ఐటి స్లాబ్ లోకి వచ్చి ఇబ్బంది పడుతున్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు ట్రైన్, బస్సులో రాయితీ తీసివేశారు. మళ్ళీ ఆ రాయితీ కోసం వినతి పత్రం అందించారు. అయినా ఇప్పటికీ అమలు కాలేదు. సెంట్రల్ హెల్త్ స్కీం (సిహెచ్ఎస్) జిల్లా కేంద్రంలో లేవు. రిటర్మెంట్ ఉద్యోగులు చిన్న చిన్న అనారోగ్య సమస్యలకు హైదరాబాద్ లాంటి మహానాగరాలకే వెళ్లవలసి వస్తుంది. సిహెచ్ఎస్ వెల్నెస్‌ని జిల్లా కేంద్రాల్లో పెడితే రిటైర్ అయిన ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. వయసు మీద పడడంతో ప్రయాణం చేయడం ఇబ్బందికరంగా మారుతుంది. సీనియర్ సిటిజెన్లు చనిపోతే ఒక నెల పెన్షన్ లేదా 30 వేల రూపాయలు ఏది ఎక్కువగా ఉంటే దానిని అందించి అంతిమ కార్యక్రమాలకు డబ్బులు చెల్లించే వారు. కానీ ఇప్పుడు అందడం లేదు.

ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్‌కు అప్ప చెప్పడం సరైన పద్ధతి కాదు. బిఎస్ఎన్ఎల్ సంస్థను కాపాడుకోవడం ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పైన ఉది. గవర్నమెంట్ సంస్థలు పోతే ప్రజలకు ఉద్యోగ కల్పన అవసరం ఉండదు. ఇప్పుడు అన్ని ప్రైవేట్ సంస్థలుగా మోడీ ప్రభుత్వం మార్చేస్తుంది. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుకు అప్పచెప్పకుండా రిటైర్మెంట్ ఉద్యోగులు పోరాటం చేస్తాం. రిటైర్డ్ ఉద్యోగ సంఘాల తరపున మోడీ ప్రభుతాన్ని దింపేంత వరకు పోరాటం చేస్తాం. ప్రైవేట్ సంస్థలతో ప్రజలకు ఇబ్బందులు ఏర్పడతాయి. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం 80వేల ఉద్యోగులను తీసేసింది. దేశ వ్యాప్తంగా ఇంకెన్నో సంస్థల్లో ఉద్యోగాలు కోల్పోయారు. బిఎస్ఎన్ఎల్ లో 60 వేలకు పైగా టవర్స్ ను ప్రైవేట్ వాళ్లకు అప్పనంగా అప్పజెప్పింది.

ఎన్నికలేవైనా.. అంగన్‌వాడీలే కీలకం

నవతెలంగాణ-వర్ని



అంగన్ వాడీ టీచర్లు ఎన్నికల నిర్వహ ణలో వెన్నెముకగా మారుతున్నారు. అసెంబ్లీ, ఎంపి, సర్పంచ్, ఎంపిటిసి ఇలా.. ప్రతి ఎన్నిక లలో ప్రధాన పాత్ర దారులుగా అంగన్‌వాడీ టీచర్లు లేనిదే పని ముందుకు పోవడం లేదు.

ఎన్నికల వేళ.. ఓటర్ల వివరాలు సేకరణ, నమోదు, కొత్త ఓటర్లు ఓటు పొందేలా ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తూ, మరో వైపు అంగన్‌వాడీ సెంటర్లను నడుపుట వారికి తలకు మించిన పనులు అప్పగిస్తున్నారు. రెగ్యులర్ విధుల్లో భాగంగా ప్రస్తుతం అంగన్‌వాడీ టీచర్లు చిన్నపిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందజేస్తున్నారు.

అదే పనిభారమైతే.. ప్రస్తుతం ఎంపి ఎన్నికల నేపథ్యంలో మరికొన్ని పనులు వీరికి అప్పజెప్పడంతో పని ఒత్తిడి పెరుగుతోంది. పని ఎక్కువ.. వేతనాలు మాత్రం తక్కువ అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పండుగ సెలవులు కూడా లేకుండా మండుటెండలో కుడా సెంటర్లు నడపడం తప్పటం లేదని అంటున్నారు.

బతుకులు మారడం లేదు

ప్రభుత్వాలు మారిన మా బతుకులు కష్టాలలోనే ఉంటున్నాయి. ఎన్నికలు, ప్రజా దర్బార్, ఓటర్ నమోదు ఇలా ఎన్నో అధిక పనులు తమకే చెప్పుతున్నారు. ఇటు పిల్లలకు చదువు చెప్పాలా అటు ప్రభుత్వ పనుల చేయాలో అర్థంకాక అనారోగ్యాలకు గురవుతున్నాం. ప్రభుత్వం పనిభారం తగ్గించి మే డే కానుకగా రాష్ట్ర ముఖ్యమంత్రి టీచర్లకు పెంచిన వేతనాలు చెల్లించాలి.

- మంగ అంగన్‌వాడీ టీచర్

ఉపాధి హామీ పనులు పరిశీలన

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ ఉపాధి హామీ పనులను, నర్సరీలను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు మాత్రమే పనిచేయాలని ఆయన కూలీలకు సూచించాడు. నిర్దేశించిన కొలతల ప్రకారం పనిచేయాలని ప్రతిరోజు 300 రూపాయల కూలిపడే విధంగా పనిచేయాలని ఆయన కూలీలకు తెలియజేశాడు. నర్సరీలో ఉదయం సాయంత్రం నీటిని మొక్కలకు పట్టాలని వందశాతం సర్వైవల్ ఉండాలని ఆయన పంచాయతీ కార్యదర్శికి సూచించారు. అనంతరం పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాలలో తాగునీటి, కరెంట్, టాయిలెట్స్ వసతులను కల్పించాలని ఆదేశించాడు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫరిధ తదితరులు పాల్గొన్నారు.

ఆయాలు లేని అంగన్‌వాడీలు

- టీహెచ్ఆర్ పంపిణీకి ఉత్తర్వులివ్వాలి
- పలువురు అంగన్‌వాడీ టీచర్ల డిమాండ్

నవతెలంగాణ-పిట్లం



అంగన్వాడీ సెంటర్లకు వేసవి కాలదృష్ట్యా మే 1వ తేదీ నుంచి 31 వరకు అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ఒకే దఫా సెలవులను ప్రకటించకుండా విడతలవారీగా ప్రకటించినప్పటికీ ఆయాలు లేని అంగన్వాడి పాఠశాలలకు టిహెచ్ఆర్ పంపిణీ చేసేలా ఉత్తర్వులు ప్రకటించాలని పలుగురు అంగన్వాడీ టీచర్లు డిమాండ్ చేస్తున్నారు.

మండల కేంద్రంలోని పిట్లం అంగన్వాడీ సెంటర్ - 3 , తిమ్మానగర్ - 1, గౌరారం సెంటర్ల ఆయాలు 3 సంవత్సరాల క్రితం వివిధ కారణాలతో మృతి చెందినప్పటికీ వారి స్థానంలో నూతన ఆయాలను నియమించకపోవడంతో అనేక ఇక్కట్లతో సెంటర్లను కొనసాగిస్తున్నప్పటికీ వేసవి కాలదృష్ట్యా టీచర్, ఆయాలు 1 తేదీ నుంచి 15 వరకు ఒకరు 16 నుంచి 31 వరకు సెలవులను ప్రకటించడంతో ఆయాలు లేని సెంటర్లలో టీచరు ఒక్కరే ఉన్నందున నెల మొత్తం పని చేయాల్సిన అవసరం ఉంది. దీంతో ఆయాలు లేని టీచర్లు ఉన్న 15 రోజుల సెలవులను కోల్పోయే పరిస్థితి ఉంది. అందుకుగానూ సంబంధిత శాఖ ఉన్నతాధికారులు సమాలోచనలు జరిపి ఆయాలు లేని అంగన్వాడీ సెంటర్లలో బాలింతలకు, గర్భిణులకు, చిన్నారులకు మే నెలకు గాను రెండు దఫాలుగా టిహెచ్ఆర్ పంపిణీ చేసేలా అనుమతులు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్లు కోరుతున్నారు.

మున్సిపల్ కార్మికులకు పనిముట్లు అందించాలి

- మున్సిపల్ పబ్లిక్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నర్సింగరావు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం పనిముట్లు అందించడం లేదు. మే డే సందర్భంగా నవతెలంగాణ దినపత్రికతో ఆయన మాట్లాడుతూ శ్రమిస్తున్న కార్మికుల కోసం ఎన్నో పోరాటాలు చేసే 44 రకాల చట్టాలను తీసుకువస్తే బిజెపి ప్రభుత్వం తీసేయాలని కుట్ర చేస్తుంది. కనీసం 200 మంది కార్మికులు ఉంటేనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలనే నిబంధన తెచ్చింది. పర్మినెంట్ కార్మికులకు ఔట్‌సోర్సింగ్ వారికి వచ్చే బెనిఫిట్స్‌ను ఇవ్వడంలో కాలయాపన చేస్తుంది. కార్మికులకు పనిముట్లు ఇవ్వకుంటే ఎలా పని చేస్తారు. సొంత డబ్బులతోనే మున్సిపల్ కార్మికులు చీపుర్లు కొనుగోలు చేసి పనిచేస్తున్నారు. దానికి అధికారులు, పాలకవర్గం చోద్యం చూస్తుంది. సంవత్సరానికి నాలుగు చీపుర్లు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంటుంది. మున్సిపల్ కార్మికులకు గడ్డపారలు, పారలు ఇవ్వడం లేదు. రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సబ్బులను అందించాలి. పర్మినెంట్ కార్మికులు రిటర్మెంట్ అయితే కంఫర్సేషన్, బెనిఫిట్స్‌పైన బిల్లుల పైన ట్రెజరీ ఏజీ ఆఫీసుకు పంపించడంలో కాలయాపన చేస్తున్నారు. రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్‌కు బడ్జెట్‌కు సంబంధం లేదు. గ్రాట్యుటీ, పెన్షన్, లీవ్ ఎన్‌క్యాస్‌మెంట్ వెంటనే ఇవ్వాలి. ఇస్తలేరు కాబట్టి రిటర్మెంట్ అయి ఉద్యోగులకు ఎటువంటి ఆదాయం లేకుండా మానసికంగా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం బడ్జెట్ లేదు అని సాకు చెప్పకుండా బెనిఫిట్స్ ఇవ్వాలి. ఎండాకాలం ఎండలు తీవ్రంగా ఉన్నందున కార్మికుల పనివేళలో 30 నిమిషాల లేదా గంట ముందే కార్మికులు విధుల ముగించుకునే విధంగా అధికారులు వెసులుబాటు కల్పించాలి.

ఏకమై ఉద్యమిస్తే సమస్యలు పరిష్కారం

- అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు కల్పన

నవతెలంగాణ-కామారెడ్డి

మీరు సిఐటియుతో కలిసి పోరాటాలు చేస్తున్నారు. విజయాలు సాధించారా..?

గత కొన్ని సంవత్సరాలుగా మేడేను కార్మికులు సాధించిన విజయంగా సంబురాలు జరుపుకుంటు న్నాం. కానీ మేము ఎదుర్కొంటున్న సమస్యలను మాత్రం పరిష్కరించుకోలేకపోతున్నాం. మా అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం ఎన్నోసార్లు ఎన్నో ఉద్యమాలు చేసినా మా సమస్యలను మాత్రం సాధించుకోలేకపోతున్నాం. అధికారులు, పాలకులు మారుతున్నారు. మా బతుకులు మాత్రం మారలేకపో తున్నాయి. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే సిఐటియు అనుబంధ సంఘాల కార్మికులందరూ ఏకమై ఐక్యతతో ఉద్యమించాలి. అప్పుడే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది.

మీరు ఏయే పోరాటాలు చేశారు?

మా అంగన్వాడీలు 22 డిమాండ్‌లతో సమ్మెలు చేయగా ఒకటి మాత్రమే అమలైంది. మా సమస్యలలో ప్రధానంగా వేసవి సెలవులు అమలు కాలేదు. అంగన్వాడి టీచర్‌గా కొనసాగి 60 సంవత్సరాలు నిండిన తర్వాత రెండులక్షల రూపాయలు ఇస్తామ న్నారు. ఆయాకు ఒక లక్ష రూపాయలు ఇస్తామన్నారు. అవేమీ ఇవ్వడం లేదు. గతంలో సమస్యలపై 24 రోజులు సమ్మె చేశాం. ఆ సమయంలో వేతనాలు పెంచుతామని ప్రభుత్వం చెప్పినా.. ఇప్పటివరకు పెంచలేదు. మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మార్చాలని ఆ 22 డిమాండ్లలో ఉండగా.. ఇదొక్కటి మాత్రం మినీ అంగన్వాడీలన్నింటిని మెయిన్ అంగన్వాడీలుగా మార్చారు.


మాట్లాడుతున్న కల్పన

వేతనాలు సరైన సమయంలో అందుతున్నాయా..?

మార్చి, ఏప్రిల్ నెల వేతనాలు ఇప్పటివరకు మాకు రాలేదు. ఆగస్టు నుండి ఏప్రిల్ వరకు ఎనిమిది నెలల అద్దె మాకు ఇప్పటి వరకు అందలేదు. పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వండి. వాటిని బలోపేతం చేయండి అని చెప్తున్న ప్రభుత్వం మాకు కావాల్సిన సౌకర్యాల కోసం అందించే అద్దెలు, వేతనాలు మాత్రం చెల్లించడంలో జాప్యం చేస్తుంది.

ఏ పార్టీ అయినా మీకు సహకరిస్తుందా..?

కార్మికులకు ఏ రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు అండగా ఉండడం లేదు. సిఐటియు మాత్రమే అండగా ఉంది. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించుకు నేందుకు సీఐటీయూ ఆధ్వర్యంలో ముందు ముందు మరిన్ని పోరాటాలను చేసేందుకు సిద్ధంగా ఉంటాం.

రిటర్మెంట్ బెనిఫిట్స్ ఏమైనా అందుతున్నాయా..?

60 సంవత్సరాల నిండిన వారి దగ్గర రిపోర్ట్ తీసుకొని ఇస్తామని చెప్తున్నారు. ఇప్పటివరకు అవి ఏమీ అందలేదు. ఈ ఎలక్షన్లు అయిపోయిన తర్వాత చేస్తామని, వారి మెమోలు, సర్టిఫికెట్లు అన్నీ జిరాక్సులను ఐసిడిఎస్ కార్యాలయంలో ఇవ్వమంటున్నారు. ప్రస్తుతం మృతిచెందితే వెంటనే మట్టి ఖర్చులకు గాను అంగన్వాడీ టీచర్లకు 20,000, ఆయాలకు 10,000 రూపాయల చొప్పున ఇస్తున్నారు.

కార్మికుల శ్రమే మూలాధారం

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిరంతరం కార్మికులు శ్రమించడంతోని ప్రపంచవ్యాప్తంగా పనులు సక్రమంగా జరుగుతున్నాయని, కార్మికులు లేని సమయంలో ఏ కార్యక్రమాలు అయినా ముందుకు కొనసాగవు. అటువంటిది భారతదేశంలో కార్మికులకు పనిగంటలను పెంచుతూ ప్రభుత్వ రంగ సంస్థలను సైతం మోడీ ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తున్నాయి. మే డే సందర్భంగా నవతెలంగాణ తెలుగు దినపత్రికతో ఆయన మాట్లాడారు.

ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించాలి. బ్యాంకులను కుదించొద్దు.కార్మిక చట్టాలను అమలు చేయాలి. పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ, బోనస్, పెన్షన్ చట్టాలు కార్మికులకు అందరికీ అమలు అయ్యేలా ప్రభుత్వాలే చూడాలి. మున్సిపల్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలి. అంతె కాకుండా హమాలీ, ఆటో, ట్రాన్స్‌పోర్టు కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలి. భవన నిర్మాణ కార్మికుల ప్రమాద మరణానికి 10 లక్షలు అందించాలి. 5 వేల రూపాయల పెన్షన్ చెల్లించాలి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, సిసిఎస్ డబ్బులు 1100 కోట్లను కార్మికులకే చెల్లించాలి. అంగన్వాడీ, ఆశా, మిడ్డే మీల్స్, గురుకుల, స్కూల్ స్వీపర్లకు రూ.26 వేల జీతం చెల్లించాలి. ఎన్హెచ్ఎం స్కీం ఆల్ క్యాడర్ సెకండ్ ఎఎన్ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని కల్పించి, రోజుకు కూలి రూ.600 చెల్లించాలి. బీడీ కార్మికులకు కనీస కూలి రేటు పెంచి నెలకు రూ.3 వేల పెన్షన్ అందించాలి. ధరలకు అనుగుణంగా కనీస వేతనాల జిఓలను సవరించి విడుదల చేయాలి.

సోషల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్‌గా సాయిలు

నవతెలంగాణ-బోధన్

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ బోధన్ నియోజకవర్గ చైర్మన్‌గా కర్రోల్ల సాయిలును నియమించారు. మంగళవారం బోధన్ పట్టణంలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కర్రోళ్ల సాయిలుకు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ మాలేపు నారాయణ ఆయనకు నియామకపత్రాన్ని అందించారు. కర్రోల్ల సాయిలు మాట్లాడుతూ తనపై నమ్మకంతో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ బోధన్ నియోజక వర్గం చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మానవ హక్కుల సంరక్షణకు, ప్రజాస్వామ్య సంరక్షణకు, ప్రజల కు చైతన్యం చేయడానికి తనవంతు పాత్ర పోషిస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం లో జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ డాక్టర్ గంప హనుమాగౌడ్, ఎస్.ఆర్.కంప్యూటర్ ప్రసాద్, శ్రావణి, సుశీల, నసీరుద్దీన్ పాల్గొన్నారు.

ఆకలిపోరులో.. జీవనం దుర్భరం



- నామమాత్రపు వేతనాలతో పేదలుగానే కార్మికులు

నవతెలంగాణ-ఆర్మూర్

శతాబ్దాలుగా మేడే ఉత్సవాలు జరుపుకుంటున్నాం.. కానీ కార్మికుల జీవితాల్లో నేటికీ వెలుగులు లేవు.. కష్టాలు..కన్నీళ్ళ బతుకులు మారడం లేదు. ప్రైవేటీకరణ, ఆధునీకరణ, కాంట్రాక్ట్ పద్ధతి లాంటి విధానాల వల్ల వేలాది మంది ఉపాధి కోల్పోతున్నారు. ఉన్న వారికి ఉద్యోగ భద్రత లేదు. కనీస వేతనాలు అందడం లేదు. కార్మిక చట్టాలు ఉన్న అమలు చేసే యంత్రాంగం కనిపించటం లేదు. కార్మికుల బతుకులు నానాటికి చితికి పోతున్నాయి.

ఉమ్మడి జిల్లాల్లో...

ఉమ్మడి జిల్లాలో కార్మికులు అనేకులు ఉన్నారు. వీరు సంఘటిత శక్తిని చాటడానికి సంఘాలుగా ఏర్పడ్డారు. ట్రాక్టర్ డ్రైవర్లు, బీడీ వర్కర్లు, మున్సిపల్ కార్మికులు, ఆటో కార్మికులు, హమాలి పని చేసేవారు తదితర రంగాల్లో జీవనం సాగిస్తున్నారు. వీరిలో 80శాతం మించి రోజు వారి కష్టార్జితంతోనే కుటుంబ పోషణ సాగిస్తున్నారు. మిగతా వారు నెలవారి వేతనాలు నామమాత్రపు భత్యాలతో బతుకుతున్నారు. యాజమాన్యాల చీత్కారాలు బెదిరింపుల మధ్య భయం భయంగా బతుకుతున్నారు. రోజు కష్టపడితే తప్ప ముద్ద దిగని అభాగ్యులు ఎందరో ఉన్నారు. భార్య పిల్లలను చేదోడు వాదోడుగా వాడుకుంటున్న ధన్యజీవులు లేకపోలేదు. ఉండేందుకు ఇల్లు లేక గుడిసెలు వేసుకొని జీవిస్తున్న వారు ఎందరో ఉన్నారు. వీరి బతుకుల్లో వెలుగులు నిండేందుకు ఇంకెన్ని సంవత్సరాలు పడతాయో వేచి చూడాల్సిందే.

వెట్టి చాకిరిలో మగ్గుతున్న బాల కార్మికులు....

ఉమ్మడి జిల్లాలలోని పలువురు బాల కార్మికులు కిరాణ షాపులు,, హోటల్లు, ఇటుక బట్టి, భవన నిర్మాణ రంగాల్లో పనులు చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారు. ఇలాంటి మేడేలు ఎన్ని వచ్చి పోతున్న వారి బతుకుల్లో మార్పు రావడం లేదు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలు.. త్వరలో జరగబోతున్న పార్లమెంట్‌లో గెలిచే అభ్యర్థులు దీనావస్థలో ఉన్న కార్మికుల సమస్యలు తీర్చుతారేమోనని వేచి చూస్తున్నారు.

కార్పొరేట్ల చేతుల్లోకి దేశం....



కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ బడా పెట్టుబడి దారి చేతుల్లోకి దేశాన్ని తాకట్టు పెడుతోంది. దేశ ఆర్థిక వ్యవస్థను అంబానీ, ఆదాని లాంటి పెద్ద పెద్ద కార్పోరేట్ శక్తులకు తాకట్టు పెట్టారు. కార్మికులు కర్షకులు, ఉద్యోగులు మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి. దేశంలో నిరుద్యోగ సమస్యను తీవ్రంగా పెంచడం వల్లనే దేశ తలసరి ఆదాయం స్థూల జాతీయోత్పత్తి జిడిపి రేట్లు పూర్తిగా పడిపోయాయి. మన దేశంలో ప్రజాస్వామ్యం ఉన్నదా అనిపిస్తుంది.

ఆరేపల్లి సాయిలు, సిపిఐ డివిజన్ కార్యదర్శి, ఆర్మూర్

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి...

మాదరి నరేష్, దళిత హక్కుల పోరాట సమితి డివిజన్ కన్వీనర్, ఆర్మూర్.



సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. సుప్రీంకోర్టు జీవో ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాన్ని అమలు చేయాలి. పెరిగిన నిత్యావసర ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలి. కనీస వేతనాలు లేక 80 నుంచి 90 శాతం మంది కార్మికులు అర్ధాకలితో ఉంటున్నారు.

కార్మిక హక్కుల కోసం.. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం పోరాడుదాం

- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు వరదయ్య

నవతెలంగాణ-బోధన్



కార్మిక హక్కుల కోసం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం పోరాడుదామని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు వరదయ్య 138వ మేడే సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8గంటల పనిదినం కోసం కార్మికులు పోరాడి తమ హక్కులను సాధించారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు చికాగో పోరాట స్ఫూర్తితో ఉద్యమించి హక్కులను, సంక్షేమ పథకాలు సాధించుకున్నారని పేర్కొన్నారు. నేటి కార్పొరేట్ ప్రపంచీకరణ యుగంలో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు కాలరాయబడుతున్నాయని అన్నారు. సంపద కొద్ది మంది చేతుల్లో పోగవుతుందని, అసమానతలు పెరుగుతున్నాయని, శ్రమకు తగ్గ ఫలితం అందక కార్మిక లోకం అవస్థలు ఎదుర్కోంటుందని అన్నారు. భారతదేశంలో గత 10ఏళ్ళ కాలంలో మోడీ ప్రభుత్వం దేశ సంపదను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పుతున్నది. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికులకు తీవ్ర మైన నష్టం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, పోస్టల్, ఓడరేవులు, బ్యాంకు, ఎయిర్‌పోర్ట్‌లను ప్రైవేట్ పరం చేసింది. లక్షలాది మంది కార్మికులు, ఉద్యోగులను రోడ్డు పాలు చేసింది. 8గంటల పని దినం 12గంటలకు పెంచింది. సమ్మె చేసే హక్కు, సంఘాలు పెట్టుకునే హక్కు లేదంటూ చట్టాలు చేసి కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తుంది. కనీస వేతన చట్టం అమలు చేయడం లేదు. ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని అమలు చేస్తుంది. కార్మిక వర్గం ఐక్యం కాకుండా కులం, మతం, ప్రాంతం అంటూ వారి మధ్య విభేదాలు, విద్వేశాలు సృష్టిస్తుంది. బడా కార్పొరేట్ సంస్థల రుణాలు మాఫీ చేస్తుంది. పేదలకు సంక్షేమ పథకాలను దూరం చేస్తుంది. నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలపై భారం వేసింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలను పీల్చి పిప్పి చేస్తుంది.

పోషణకు సరిపడే కనీస వేతనం అందించాలి

- సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



కార్మికులకు కుటుంబ పోషణకు సరిపడే విధంగా కనిస వేతనం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కార్మికులకు నిత్యం అవసరమైన శారీరక శ్రమకు అవసరమైన పౌష్టికాహారాన్ని కొనుగోలు చేసే అంత ఆర్థిక పరిస్థితి ఉండాలి. మే డే సందర్భంగా నవతెలంగాణ దినపత్రికతో మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 20వేలనుండి 28 వేల వరకు వేతనం ఉంటేనే కడుపునిండా ఆహారం పొందగలుగుతారు. ప్రస్తుతం ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే కార్మికులకు 5 వేల నుంచి 8 వేల వరకు వేతనంతో సరిపెడుతున్నారు. ప్రతి చోట కార్మికుడికి పని ఉన్నప్పటికీ, ప్రైవేట్ యాజమాన్యాలు కార్మికుడికి పని పెంచుతూ, ఇద్దరు చేసే పనులను ఒక్క కర్మికుడితోనే వెళ్లదీస్తున్నారు. కార్మికునికి కొనుగోలు శక్తి పెరగాలి. సరుకుల ధరలు పెరుగుతున్నాయి. వేతనం సరిపోవడం లేదు. శ్రమ చేసే వారిని ప్రభుత్వం గుర్తించాలి. ఆనాడు పోరాటం చేసి 44 చట్టాలను తీసుకొస్తే దానిని మోడీ ప్రభుత్వం 4 కోడ్ లుగా చేసింది. పెట్టుబడిదారులకు కార్మికులను బానిసలుగా చేసే విధంగా కోడ్‌లు ఉన్నాయి. జెపి ప్రభుత్వం పునరాలోచన చేసి కోడ్‌లను మార్చకపోతే ప్రభుత్వాన్నే మార్చాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వం మారితేనే కోడ్‌లు తొలగి 44 చట్టాలను అమలు అవతాయి. కార్మికులు ఎటువంటి డిమాండ్ చేయకుండా కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ఉండేవిధంగా సవరణ చేశారు. లేబర్ ఆఫీసర్‌ని సైతం అడిగే ఛాన్స్ లేకుండా పోతుంది. నిరుద్యోగం పెరిగితే బానిసత్వం పెరుగుతుంది. కార్మికులకు సరిపడా వేతనం లేక విద్య వైద్యం పొందలేక పోతున్నారు. కార్మికులకు సరిపడే వేతనం అందుకుంటేనే నాణ్యమైన విద్య వైద్యం పొందగతుగుతారు.

10లో 91.31 శాతం ఉత్తీర్ణత



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పది పరీక్ష ఫలితాల్లో 4,94,207 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అయ్యారు అందులో బాలురు 2,48,999 మంది, బాలికలు 2,45,208 మంది పరీక్షకు హాజరయ్యారు. అందులో 4,51,272 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 2,22,656 మంది బాలురు, 228616 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారని జిల్లా విద్యాధికారి ఎన్వి దుర్గాప్రసాద్ తెలిపారు. గతంలో విద్యార్థి పరీక్ష ఫలితాలలో 21 ర్యాంకు సాధించగా, ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 14వ స్థానం సాధించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సారి 91.31 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని డిఈఓ తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించినందుకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.

నాలేశ్వర్ విడిసిపై కేసు నమోదు

నవతెలంగాణ-నవీపేట్

ఇసుక తరలింపు విషయమై సోమవారం రెవెన్యూ పోలీసు అధికారులను నాళేశ్వర్ వీడిసి సభ్యులు అడ్డుకోవడం, దౌర్జన్యం చేసిన సందర్భంగా సిపి కల్మేశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం కేసులు నమోదు చేసినట్లు ఎస్సై యాదగిరి గౌడ్ తెలిపారు. తాహసిల్దార్ నారాయణ అనుమతుల మేరకు నాలేశ్వర్ ఇసుక పాయింటు నుండి మూడు ఇసుక ట్రాక్టర్లు బినోల గ్రామానికి తరలిస్తుండగా నాలేశ్వర్ వీడిసి సభ్యులు ట్రాక్టర్లను అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో సంఘటన స్థలానికి రెవెన్యూ, పోలీసు అధికారులు వెళ్లి సముదాయించిన ట్రాక్టర్లను వదలకపోవడంతో తహసిల్దార్ నారాయణ ఫిర్యాదు మేరకు నాలేశ్వర్ వీడీసీ సభ్యులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. విడిసి సభ్యులు చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఔటింగ్ పేరుతో లూటీ

- ధాన్యం సేకరణలో పలు రైస్‌మిల్లర్ల అక్రమాలు
- ఒక్కో లారీ నుంచి 20-30 బస్తాలు కట్
- ప్రశ్నిస్తే.. తిరిగి తీసుకెళ్లాలంటూ దబాయింపు
- లబోదిబోమంటున్న రైతులు
- వంతపాడుతున్న అధికారులు, పాలకులు..?
- ప్రతేడాదీ ఇదే తంతు
- పాలకులు మారినా.. దోపిడీ ఆగట్లే



ధాన్యంను లోడ్ చేస్తున్న కూలీలు

నవతెలంగాణ-నిజాంసాగర్

ఆరు నెలలు కష్టపడి ధాన్యం పండించడం ఒకెత్తయితే.. దానిని తూకం వేయించి రైస్‌మిల్లుకు తరలించడం రైతులకు మరో ఎత్తవుతోంది. ఆరుగాలం శ్రమించి సాగు చేస్తే తీరా ధాన్యం కొనుగోలు చేసే సమయంలో అనేక కొర్రీలు పెడుతూ రైతులను నిలువునా ముంచుతున్నారు. పొల్లు, తరుగు పేరిట రైతులను మోసం చేయొద్దని ఒక వైపు అధికారులు చెబుతున్నా.. మరో వైపు యథేచ్చగా దోపిడీ జరుగుతోంది. తూకం వేసిన ధాన్యం రైస్‌మిల్లుకు తరలిస్తే.. ఔటింగ్ పేరుతో పలు రైస్‌మిల్లులు ఒక్కో లారీలో నుంచి 20 నుంచి 30 బస్తాలు కట్ చేస్తున్నారు. ఎవరైనా రైతులు ప్రశ్నిస్తే ధాన్యం తిరిగి వెనక్కు తీసుకెళ్లాలని, దిక్కున్నచోట చెప్పుకోమని దబాయిస్తున్నట్టు రైతులు వాపోతున్నారు. గతంలో ఇదే విధంగా కొనసాగగా.. ప్రస్తుతం ప్రభుత్వం మారినా.. దోపిడీ మాత్రం ఆగడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాలకులు, రైస్‌మిల్లర్లు కుమ్మక్కయ్యారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం వ్యాప్తంగా మూడు సొసైటీల పరిధిలో 26 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు దాదాపు 5 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేపట్టారు. అయితే ధాన్యం తూకం వేసే సమయంలోనే పొల్లు, తేమ, కడ్తా పేరుతో 40 కిలోల బస్తాను 41.6 నుంచి 42 వరకు తూకం వేస్తున్నారు. తూకం వేసిన బస్తాలను రైస్‌మిల్లులకు తరలిస్తున్నారు. మండలంలో మూడు రైస్‌మిల్లులతో పాటు పెద్దకొడప్‌గల్, పిట్లం, బిచ్కుంద, బీర్కూర్, బాన్సువాడలోని పలు రైస్‌మిల్లులకు అలాట్‌మెంట్ ప్రకారం తరలిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. ధాన్యం రైస్‌మిల్లుకు చేరిన తర్వాత అసలు కథ మొదలవుతుంది.

పట్టని సొసైటీలు, పాలకులు..

ప్రతిసారి ధాన్యం సేకరణలో రైతులకు అనేక కొర్రీలు పెడుతున్నా.. పలు సొసైటీలు, పాలకులు, అధికారులు పట్టనట్టుగానే వ్యవహరిస్తున్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు. అందరూ కుమ్మక్కై తమను నిలువునా ముంచుతున్నారని వాపోతున్నారు. ప్రభుత్వం మారినా దోపిడీ మాత్రం మారడం లేదని, కండువాలు మార్చుకుంటున్న పాలకులు.. దోపిడీని నిరంతరాయం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు స్పందిం చాలని, దోపిడీని అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

ఔటింగ్ పేరుతో లూటీ..

తూకం వేసిన ధాన్యం లారీల్లో రైస్‌మిల్లుకు తరలించిన తర్వాత రైస్‌మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారు. ఔటింగ్ రాదని, మరింత తరుగు కావాలంటూ పేచీ పెడుతున్నారు. ఒక్కో లారీ నుంచి 20 నుంచి 30 బస్తాలు ఔటింగ్ కోసమంటూ తీసుకుంటున్నారు. ప్రశ్నిస్తే.. ధాన్యం తిరిగి వెనక్కు తీసుకెళ్లాలంటూ దబాయిస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నట్టు రైతులు ఆవేదన చెందుతున్నారు. రబీ ధాన్యం ఎక్కువగా బాయిల్డ్ రైస్‌మిల్లులకే తరలిస్తారని, ఔటింగ్ కోసం అదనంగా ధాన్యం తీసుకోవాల్సిన అవసరం లేకున్నా.. పలు మిల్లర్లు సిండికేట్‌గా మారినట్టు విశ్వసనీయ సమాచారం. క్వింటా ధాన్యానికి 67 కిలోల బియ్యం ఇవ్వాల్సి ఉంటుంది. కాగా ఇంత జరుగుతున్నా.. సదరు సొసైటీలు, అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. అందరూ కలిసి కుమ్మక్కై తమను ముంచుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైస్‌మిల్లుల్లో దించుకోమంటున్నారు



నారాయణ రెడ్డి. నిజాంసాగర్

నా పేరు నారాయణ రెడ్డి. నేను 10 ఎకరాలను కౌలుకు పట్టుకొని పొలం పండిస్తే నాకు 980 బస్తాల ధాన్యం పండింది. కొనుగోలు కేంద్రాల్లో విక్రయించా. ఆ ధాన్యాన్ని రైస్ మిల్లుకు పంపిస్తే అక్కడ ఔటింగ్ సాకుతో 23 బస్తాల ధాన్యాన్ని కటింగ్ చేశారు. ఇది ఏంటి అని అడిగితే ఏదో ఒక సాకు చెప్తున్నారు. 23 బస్తాల ధాన్యం కటింగ్ చేస్తేనే మిల్లులో దించుకుంటామని లేదంటే మీ లారీని మీరే తీసుకెళ్లాలని మిల్లు వారు దబాయించారు. ఏం చేయాలో అర్థం కాక వెనుదిరిగిన నాతో పాటు మా గ్రామంలో చాలా మంది రైతుల ధాన్యాన్ని రైస్ మిల్ వారు కటింగ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలి.

సమీక్షలే.. పర్యవేక్షణ కరువు

ధాన్యం సేకరణకు ముందు అధికారులు పెద్దఎత్తున సమీక్షలు నిర్వహిస్తూ.. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా సేకరణ సాగాలని సూచిస్తున్నా.. క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా జరుగుతుంది. కడ్తా, పొల్లు తదితర కారణాలతో ఎక్కువగా ధాన్యం తరుగు తీస్తే చర్యలు తీసుకుంటామని చెబుతున్నా.. ఎక్కడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దీంతో రైస్‌మిల్లర్లు ఆడింది ఆటగా.. పాడింది పాటగా మారుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. చర్యలకు ఉపక్రమిస్తేనే రైస్‌మిల్లర్ల ఆగడాలను అరికట్టవచ్చని చెబుతున్నారు.



నిత్య షా | నిత్య శ్రీ | రితేష్ రెడ్డి | అర్షిత
హసిని | జాసన్ | శ్రీహిత | వచన్

పది ఫలితాల్లో కాకతీయ ప్రభంజనం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పదోతరగతిలో కాకతీయ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి ప్రభంజనం సృష్టించారని కాకతీయ విద్యాసంస్థల చైర్‌పర్సన్ విజయ లక్ష్మి అన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థు లను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2024 పది పరీక్ష ఫలితాల్లో కాకతీయ విద్యార్థులు టి.నిత్య శ్రీ, వై.రితిష్ రెడ్డి, కె.జాసాన్, నిత్యషా, బి.హాసిని, ఎం.అర్షిత, ఏ.వచన్, వై. శ్రీహిత 10 జీపిఏ సాధించారని తెలిపారు. 9.8 జీపిఏ 33 మంది, 9.7 జీపిఏ 60 మంది, 9.5 జీపిఏ 144 మంది విద్యార్థులు సాధించారని అన్నారు. స్కూలు స్థాయి నుండే ఐఐటి ఫౌండేషన్ కోర్సుని కళాశాల లెక్చర్లచే విద్యాబోధన మూలంగా, ఇంటర్ నేషనల్ లెవల్ పర్సనాలటి డెవలప్మెంట్ శిక్షకుల ద్వారా బోధన చేయడం మూలంగా పదిలో 10 గ్రేడ్‌లు అవలీలగా సాధించగలిగారని చెప్పారు. ఇంతటి అద్భుతమైన విజయాలకు కారకులైన కాకతీయ విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విశేషమైన కృషినందించిన అధ్యాపక బృందానికి, ప్రోత్సాహాన్ని అందించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు అని కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్లు సిహెచ్. తెజస్విని, సిహెచ్. రామోజీరావు, ప్రిన్సిపల్ ఎండీ ఫరీదుద్దీన్ తెలిపారు. ఇంతటి అద్భుతమైన విజయాలకు కారకులైన బిడ్డల్ని ప్రేమించే తల్లిదండ్రులకు.. ఆ బిడ్డల భవితకు రూపమిచ్చే కాకతీయ అధ్యాపక బృందానికి... ఈ ఫలితాలు తరగని, చెరగని ఆత్మీయ బంధాలుగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ ప్రిన్సిపాల్స్ పి.వి. నటరాజ్, యం. గిరిధర్ రాజ్, చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీపీ బుద్దె సావిత్రిని పరామర్శించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ



సావిత్రిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

నవతెలంగాణ-బోధన్

బోధన్ ఎంపీపీ బుద్దే సావిత్రి భర్త మాజీ ఎంపిటిసి బుద్దె రాజేశ్వర్ గత నాలుగు రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ వలన మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఆ సమాచారాన్ని తెలుసుకున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి మంగళవారం సాలూర గ్రామానికి వచ్చి ఎంపీపీ బుద్దె సావిత్రి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ రంగంలో ఒక మంచి పేరు సాధించి తక్కువ వయసులో బుద్దె రాజేశ్వర్ హఠాన్మరణం చెందడం కలిచివేసిందని అన్నారు. ఆపత్కాలంలో తాము అండగా ఉంటామని ఎలాంటి అధైర్యపడవద్దని ఎంపీపీ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఆయన వెంట ఉపాధ్యాయ సంఘం నేతలు ఇల్తెపు శంకర్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్, కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుశాల్, వివిధ మండలాల ఉపాధ్యాయులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా ఉచిత ఆర్చరి శిక్షణ తరగతులు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

ఖేలో ఇండియా ఉచిత ఆర్చరి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా అధికారి జె.ముత్తన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా (ఎస్ఏఐ) బెంగుళూరు ఆదేశాల మేరకు జిల్లా పరిసర ప్రాంతాల, గ్రామాల్లోని యువతి, యువకులు, ఈ వేసవి సెలవులలో విలు విద్యలో ఉచిత శిక్షణ ద్వారా వారిలోని నైపుణ్యతను గుర్తించి జిల్లా, రాష్ట్ర, జాతీయ, ఒలింపిక్ క్రీడలలో రాణించాలని పేర్కొన్నారు. నిజామాబాదు జిల్లాలో యువతి, యువకులు ఖేలో ఇండియా (కీర్తి) పథకం ద్వారా వేసవిలో ఉచిత అర్చరి శిక్షణతో, ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి, తదుపరి స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా వారిచే నిర్వహించే క్రీడా శిక్షణ కేంద్రాలలో తీసుకుంటారని తెలిపారు. అందుకు ఆసక్తి గల అభ్యర్థులు 9 నుండి 18 సంవత్సరల వయస్సు లోపు యువతి, యువకులు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు తిసుకొని నేరుగా ఈనెల 03 న ఉదయం 7 గంటలకు, రాజారం స్టేడియం నాగారంలో సెలెక్షన్స్ లో 9 రకాల ఫిజికల్ టెస్టులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. హైట్, వెయిట్, ఫ్లెక్సిబిలిటీ, స్టాండింగ్ వర్టికల్ జంప్, స్టాండింగ్ బోర్డ్ జంప్, మెడిసిన్ బాల్‌త్రో, 30 మిటర్స్ ఏజిలిటి మిటర్స్ షటిల్ రన్, సిటప్స్, 800 మీటర్స్ (అండర్ 12), 1.6 కిలోమీటర్ (ఎబో 12 ఇయర్స్) టెస్టులు నిర్వహిస్తారని తెలిపారు. మిగతా వివరాలకు అర్చెరీ కోచ్ యం. మురళి పోన్ నెంబర్ 9848919480 ను సంప్రదించాలని కోరారు.

ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు : డిఇఓ



పాఠశాల ప్రిన్సిపాల్‌లతో మాట్లాడుతున్న ఇంటర్ విద్య అధికారి రవికుమార్

నవతెలంగాణ నిజామాబాద్ సిటి

2023-24 విద్యా సంవత్సరానికి ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు తరగతులను నిర్వహించి వారి ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నామని జిల్లా ఇంటర్ విద్యాధికారి టి. రవికుమార్ తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సాధించిన ఫలితాలపై జిల్లా ఇంటర్ విద్య అధికారి మంగళవారం తన కార్యాలయంలో ప్రిన్సిపాల్‌లతో సమీక్ష నిర్వహించారు. సబ్జెక్టుల వారీగా వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిర్ణయం మేరకు ఆయా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు సబ్జెక్టుల వారీగా ఫలితాలను సమీక్షించి ఆయా సబ్జెక్టుల లెక్చరర్ల ద్వారా వెంటనే బోధనా తరగతులను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ తరగతులు ఫెయిల్ అయిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ నెల 24 నుండి నిర్వహించనున్న సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులందరూ ఈ తరగతులను హాజరుకావాలని అన్నారు. కాగా ఫెయిల్ అయిన విద్యార్థులకు వెంటనే పరీక్ష ఫీజులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయా సబ్జెక్టులలో తరగతులను నిర్వహించేందుకు అధ్యాపకుల సేవలను కచ్చితంగా వినియోగించుకోవాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. విషయ పరిజ్ఞానం తక్కువగా ఉన్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని వారు ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కళాశాలలో 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యే విధంగా సప్లిమెంటరీ పరీక్షలకు సంసిద్ధం చేయాలని అన్నారు. సబ్జెక్టుల వారీగా ఉత్తీర్ణత తక్కువ సాధించడానికి గల కారణాలను కూడా జిల్లా ఇంటర్ విద్య అధికారి అడిగి తెలుసుకున్నారు. పేద, బడుగు, మైనారిటీ, బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు చదివే ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రతి ప్రిన్సిపాల్ తరగతులు నిర్వహణ పై ఖచ్చితంగా వ్యవహరించాలని అన్నారు.

మహిళా హత్య కేసు ఛేదన

- నిందితుల అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-గాంధారి


గత రెండు రోజుల క్రితం గాంధారిలో గల నల్లాల బావిలో దొరికిన కుళ్లిపోయిన మృతదేహం గాంధారి మండల కేంద్రానికి చెందిన బుర్రి కీర్తనగా గుర్తించినట్టు పోలీసులు తెలిపారు. కీర్తన సొంత గ్రామం లింగంపేట్ మండలంలోని కొర్పోల్. 9 నెలల క్రితం గాంధారి మండల కేంద్రానికి చెందిన బుర్రి విజయ్‌తో వివాహం కాగా భార్యాభర్తలు ఇద్దరూ పెళ్లైన కొన్నాళ్లకే బంధువులందరికీ దూరంగా గాంధారిలో వేరే దగ్గర కిరాయికి ఉంటున్నారు. వాళ్ల కాపురంలో రోజు గొడవలు జరిగుతూ ఉండేది. అలాగే విజయ్ కుమార్ భార్యపై అనుమానం పడేవాడు. ఎలాగైనా చంపేయాలని గాంధారి మండలానికి చెందిన మరొక వ్యక్తి (బాల నేరస్తులు)ని గత నెల రోజుల క్రితం తన కిరాయికి ఉంటున్న రమ్మని కీర్తనను భర్త గొంతు పిసకగా.. కొన ఊపిరితో ఉన్న ఆమెను ఇద్దరు కలిసి మెడకు టవల్‌తో బిగించి ఉరివేయగా చనిపోయింది. ఎవరికి అనుమానం రాకుండా గోనెసంచిలో కట్టి గాంధారి చివరలో గల పాడైన బావిలో పడేశారు. మృతురాలికి దగ్గరి బంధువులు ఎవరూ లేకపోవడంతో ఎవరూ కూడా ఫిర్యాదు ఇవ్వలేదు. గత మూడు రోజుల క్రితం రక్తసంబంధీకులు అతన్ని బలవంతం చేయగా పిఎస్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వడంతో, గాంధారి పోలీసులకు భర్తపైనే అనుమానం ఉండడంతో బావిలో వెతికి చూడగా కుళ్ళిపోయిన స్థితిలో శవం లభించింది. దీంతోవారు నేరాన్ని ఒప్పుకోవడంతో జ్యూడీషియల్ రిమాండ్‌కు పంపినట్టు పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



రెంజల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



ఎడపల్లి: మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-రెంజల్/ఎడపల్లి

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీ జీవన్‌రెడ్డికి తమ ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు పి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరోగ్యానికి పథకాలను అమలు పరచడంతో పాటు, రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయక, కేవలం వాగ్దానాలకు పరిమితమైందనివారు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులలోపు గ్యారెంటీ పథకాలను అమలు పరిచే దిశలో ముందుకు కొనసాగుతోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్, జిల్లా నాయకులు తాహెర్‌బిన్ హందాన్, అరికెల నర్సారెడ్డి, జడ్పిటిసి నాగభూషణంరెడ్డి, జి.సాయిరెడ్డి, సాయిబాబాగౌడ్, ధనుంజయ్, తాజా మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, మాజీ ఎంపిటిసి నరసయ్య, గంగాకృష్ణ, గయా ఉద్దీన్, జావిద్, బి.రవి, శ్రీనివాస్, సవిత సంతోష్, ఇందిరారెడ్డి, సురేందర్‌గౌడ్, రాజు, కార్తీక్, మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎడపల్లి : కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నిజామాబాద్ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు ఖాయమని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవన్‌రెడ్డి నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్పి ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, ఎస్సీ సెల్ బాపునగర్ ఈరంటీ లింగం, మాజీ సర్పంచులు శంకర్ నాయుడు, విజయ్ కుమార్, పొల్దా భాస్కర్‌రెడ్డి, మెగావత్ సునీత రవి, ఎడపల్లి, జైతాపూర్ సహకార సంఘాల అధ్యక్షులు పోల మల్కారెడ్డి, కారాటూరి సత్యనారాయణ, సుంచనకోట రాధా కిషన్‌గౌడ్, విజయ్‌గౌడ్, మచ్కూరి గంగాధర్, తాటి సంతోష్‌గౌడ్, కుంట సంతోష్, చేపూర్ శ్రీనివాస్‌గౌడ్, ఇల్లందుల రంజిత్ గౌడ్, ఫారాన్, గంగాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జేవియర్‌లో ఉత్తమ ఫలితాలు



నవతెలంగాణ నిజామాబాద్ సిటీ
సెయింట్ జెవియర్ లో ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల యాజమాన్యం పి.నరసింహ, ప్రిన్సిపాల్ లత గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 శాతం ఉత్తీర్ణత పొందారని బి. సాహితీ, సి.అస్మిత 9.8 జిపిఏ ఉత్తమ మార్కులు సాధించారని అన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రశంసించారు విద్యార్థులు మంచి మార్కులు సాధించుటకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌లో ఎస్ఆర్ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
నిజామాబాద్‌లో ఎస్ఆర్ విద్యార్థుల ప్రభంజనం సృష్టించారని ఎస్ఆర్ పాఠశాల జోనల్ ఇంచార్జ్ ప్రణీత్ కుమార్ అన్నారు. ఎస్ఎస్‌సి ఫలితాల్లో నిజామాబాద్‌లోని ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని అన్నారు. 12 మంది విద్యార్థులు యమ్.డి సనాం, జి. అభిగ్న, ఈ. విట్టల్, యస్.హర్షిత్ రెడ్డి, యస్. స్వంజనా, వెంకట ప్రసూన్, యమ్. హరిణి, ఈ.శ్రీశాంత్, జి.మనస్విని , కె. రుచితా, బి.నక్షత్ర, బి.లలితాదిత్య, 10జీపీఏ సాధించారు. ఇంతే కాకుండ 9.8 - 16మంది విద్యార్థులు, 9.7 - 18 మంది విద్యార్థులు 9.5 - 27మంది విద్యార్థులు, 9.3 - 37 మంది విద్యార్థులు , 9.2 - 23మంది విద్యార్థులు, 9.0 - 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు అని అన్నారు. కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ ప్రణీత్ కుమార్, ప్రిన్సిపాల్స్ ఇషాక్‌అహ్మద్, సరళ, మేరి విద్యార్థులను, వారి తల్లితండ్రులను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

పదవ తరగతి ఫలితాల్లో

సత్తా చాటిన బాలికలు

- ఆదర్శపాఠశాల, కేజీబీవీ, గురుకులాలు, పాఠశాలల్లో 95శాతంపైనే ఉత్తీర్ణత
- ఉత్తమ జీపీఏ సాధించిన ప్రభుత్వ విద్యార్థులు



ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులు

నవతెలంగాణ-బాల్కొండ
మంగళవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో మండల పరిధిలోని పాఠశాలల్లో బాలికలు తమ సత్తా చాటారు. పదో తరగతి పరీక్షల్లో 542 విద్యార్థులు హాజరు కాగా 538 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. నలుగురు విద్యార్థులు ఫెయిలయ్యారు. బాల్కొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒకరు, ఆదర్శ పాఠశాలలో ముగ్గురు, మైనారిటీ బాలికల పాఠశాలలో ముగ్గురు, మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో నలుగురు, కృష్ణవేణి హై స్కూల్‌లో ఎనిమిది మంది, శాంభవి హై స్కూల్‌లో ఒకరు, మదర్ థెరిస్సాలో ఒకరు, సెయింట్ ఈఏఎస్‌లో ఒకరు 10 శాతం గ్రేడ్ సాధించారు. మండల పరిధిలో 22 మంది విద్యార్థులు 10 శాతం సాధించగా అందులో 20 మంది బాలికలు ఉన్నారు. మండల పరిధిలోని చిట్టాపూర్, కిసాన్‌నగర్, వన్నెల్ (బి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఆదర్శ పాఠశాల, మైనారిటీ బాలికల పాఠశాల, కేజీబీవీ, మహాత్మ గాంధీ జ్యోతిబాపూలే బాలికల పాఠశాల, కృష్ణవేణి హై స్కూల్, శాంభవి హైస్కూల్, మదర్ థెరిస్సా హైస్కూల్, సెయింట్ ఈఏఎస్ పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించగా, జడ్‌పిహెచ్ఎస్ బాల్కొండ 97.40 శాతం నియో హైస్కూల్ 50శాతం ఫలితాలు సాధించారని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు.

గురుకుల విద్యార్థినుల విజయ కేతనం



డిచ్‌పల్లి : పదవ తరగతి ఫలితాల్లో డిచ్‌పల్లి మండలంలోని దర్మారం బీ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినిలు 99 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ బి.సంగీత ఒక ప్రకటనలో తెలిపారు. పి.వనిత 10/10 జీపీఏ సాధించి పాఠశాల టాప్‌గా నిలవగా కె. కావ్యలహరి 9.8 జీపిఏతో రెండవ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. 25మంది విద్యార్థినులు 9.0-9.9 జీపిఏతో ఉత్తమ ప్రతిభ చూపారని, ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

ఆదర్శ పాఠశాలలో 99 శాతం ఉతీర్ణత



ధర్పల్లి : పదో తరగతి ఫలితాల్లో ఆదర్శ పాఠశాల ధర్పల్లి విద్యార్థులు 99 శాతం ఉత్తీత సాధించారు. ఐదుగురు విద్యార్థులు 10 శాతం జీపిఎ సాధించారు. అలాగే 9.0 కన్న ఎక్కువ జీపిఎ 29 మంది విద్యార్థులు సాధించారని ప్రిన్సిపాల్ రాజేంద్రసాహెబ్ తెలిపారు. 10 శాతం జీపిఎ సాదించిన మెగావత్ పల్లవి, సబావత్ అంకిత, పద్మ అక్షయ, లోలం మేఘన, చాట్ల చందన, ఇతర విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని పిటిఏ సభ్యులు తదితరులు అభినందించారు.

ఆదర్శ పాఠశాలలో 95 శాతం ఉత్తీర్ణత



డిచ్‌పల్లి : పదవ తరగతి ఫలితాలలో ఆదర్శ పాఠశాల డిచ్‌పల్లి విద్యార్థులు 95శాతం ఉతీర్ణత సాధించారు. మండ మూల్య 10/10 జిపిఎ సాధించినట్లు ప్రిన్సిపాల్ గణేష్ కుమార్ తెలిపారు. 9.0 కన్న ఎక్కు వగా 20మంది విద్యార్థులు జీపిఎ సాధించా రని ప్రిన్సిపాల్ తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

భీంగల్ మండల విద్యార్థుల ప్రభంజనం



భీంగల్/భీంగల్ రూరల్ : పదవ తరగతి పరీక్ష ఫలితల్లో భీంగల్ మండలం లోని అన్ని పాఠశాలలు అద్భుతమైన ఫలితా లు సాధించాయి. మొత్తం22 పాఠశాలల్లో 19 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఇందులో 5గురు విద్యార్థులు 10/10 సాధించారు. కె.అపూర్వ జడ్‌పిహె చ్ఎస్ భీంగల్, శబుంం లిటిల్ ఫ్లవర్ స్కూల్, శ్రవణ్య జడ్‌పిహెచ్ఎస్ ముచ్కూర్, సిహెచ్.శివానీ జడ్‌పిహెచ్ఎస్ ముచ్కూర్, ఎం. శ్రీవల్లి జడ్‌పిహెచ్ఎస్ ముచ్కూర్ 10/10 సాధించారు. మండలంలోని మొత్తం 755 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 747 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 08 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. భీంగల్ మండల స్థాయి ఫలితాలు 99శాతం రావడం జరిగింది. మంచి ఫలితాలు సాధించుటకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ తరపున అభినందనలు తెలిపారు. 10/10 సాధించిన అపూర్వను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ స్వామి, ఉపాధ్యాయులు లింబాద్రి, రాములు, వినోద్, రాజకుమార్, సిబ్బంది దిలీప్, జెలందర్ పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ



రచన ప్రశాంత్

ముప్కాల్ : పది ఫలితాల్లో ముప్కాల్ కేజీబీవీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ఎస్వో ఆర్.వినోద తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో 34 మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా 34 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. 10/10జీపిఎకు 9.8 గ్రేడ్ సాధించిన శృతికి పాఠశాల అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలురు 73, బాలికలు 37 మొత్తం 110 విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయగా, అందులో ఇద్దరు బాలురు కార్తికేయచారి, ప్రశాంత్, బాలికల్లో రచన ఈ ముగ్గురు విద్యార్థులు 10/10 జీపిఏ సాధించి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చారని ప్రధానోపాధ్యాయులు గంగారాం అన్నారు. మండలంలోని రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సైతం 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల విద్యార్థులు 32 మంది పరీక్షలు రాసి వంద శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రధానోపాధ్యాయులు జక్కుల రవికుమార్ తెలిపారు.

విద్యార్థులకు అభినందనలు..

ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు కార్తికేయ చారి, ప్రశాంత్, రచన 10/10 జీపిఎ సాధించడం పట్ల పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలలో 90.4శాతం ఉత్తీర్ణత



మోర్తాడ్ : మండలంలోని ఎనిమిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొత్తం 235 మంది విద్యార్థులకు గాను 221 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఆంధ్రయ తెలిపారు. జడ్‌పిహెచ్ఎస్ దొనకల్, జడ్‌పిహెచ్ఎస్ శెట్పల్లి, జడ్‌పిహెచ్ఎస్ సుంకేట్, గౌట్ హైస్కూల్ మోర్తాడ్ 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పాఠశాల చెందిన జే.వర్షిత 9.8 సుంకేట్, శెట్పపల్లి పాఠశాలకు చెందిన నందిత 9.8 సాధించినట్లు తెలిపారు. మండలంలోని రెండు ప్రైవేట్ పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించగా నవోదయ పాఠశాల చెందిన ఆదిభ ఫిర్దోస్ 10 జీపిఎ మార్కులు సాధించినట్లు తెలిపారు.

పదిలో నలుగురికి 10 జీపీఏ



మహితి వర్షిని

నవీపేట్ : పది ఫలితాల్లో మండలంలోని నలుగురు విద్యార్థులు 10జీపీఏ సాధించారు. మండల కేంద్రంలోని బాలికల పాఠశాలకు చెందిన ముభాషిరానాజ్, నబిలాని షాత్, స్కాలర్స్ పాఠశాలకు చెందిన జి.మహితి, కే.వర్షిని 10జిపిఏ సాధించినట్లు ఎంఈఓ గణేష్‌రావు తెలిపారు. మండలంలోని నాలేశ్వర్, బినోల ప్రభుత్వ పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించగా మండల కేంద్రంలోని స్కాలర్స్ హైస్కూల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 94శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ గణేష్ రావు తెలిపారు.

14 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత

మాక్లూర్ : మండలంలోని 14 జిల్లా పరిషత్ పాఠశాలలో పదివ తరగతి పాఠశాలలో 100శాతం రిజల్ట్ సాధించారని మండల విద్యాశాఖ అధికారి రాజ్ గంగారెడ్డి మంగళవారం తెలిపారు. కేజీబీవీ 100శాతం రిజల్ట్ సాధించడం జరిగిందనీ, యావరేజ్ మండల ఫలితాలు 99.22శాతం. మొత్తం మండలంలోని 640 మంది విద్యార్థుల్లో 635 మంది పాస్ అయ్యారని అన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలలు

ఆర్మూర్ : మండలంలో ఈ విద్యా సంవత్సరంలో 10 పరీక్షలకు 1849 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి రాజా గంగారాం మంగళవారం తెలిపారు. 1742 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా అందులో 10 జీపీఏ సాధించిన విద్యార్థులు 36, మండల పాస్ పర్సెంటేజ్ 94శాతం అని, 100 శాతం సాధించిన పాఠశాలలు 24 అని చెప్పారు. ఫెయిల్ ఐన విద్యార్థులు ఈనెల 16 లోపు తాము చదివిన పాఠశాలలో పరీక్ష ఫీజు చెల్లించి జూన్ 3 నుండి 13 వ తేదీ వరకు జరిగే సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కావాలని కోరారు. పట్టణంలోని మోడల్ పాఠశాల, కేజీబీవీ, ప్రభుత్వ బాలుర, బాలికల మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉత్తమ మార్కులు సాధించినట్లు మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ కేజీబీవీ ప్రత్యేక అధికారిని గంగామణి ప్రాధనోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, వనజ తదితరులు తెలిపారు.

ఏర్గట్ల : ఏర్గట్ల మండలంలోని ఏర్గట్ల, తొర్తి, తడపాకల్, తాళ్ళ రాంపూర్, గుమ్మిర్యాల్ గ్రామాలకు చెందిన 155 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 53 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు ఎంఈఓ ఆంధ్రయ్య తెలిపారు. తడపాకల్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన శ్రీలేఖ 8.7, నిఖిత 8.5 అత్యుత్తమ జీపీఏలు సాధించారని అన్నారు. మండలం మొత్తంగా ఏర్గట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 58 మంది పరీక్షలు రాయగా 26 మంది ఫెయిల్ అయ్యారని, కస్తూర్బా బాలికలు 38 విద్యార్థులకు గాను 9 మంది ఫెయిల్ అయ్యారని, గుమ్మిర్యాల్ 16 మంది విద్యార్థులకు 6 మంది ఫెయిల్ అయ్యారని అన్నారు. తడపాకల్ 26 మందికి గాను 4 గురు విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, తాళ్ళ రాంపూర్ 8 మందికి గాను 7 మంది ఫెయిల్ అయ్యారని, తొర్తి విద్యార్థులు 9 మందికి గాను ఒక్కరు ఫెయిల్ అయ్యారని తెలిపారు. మండలంలో 65.81శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 90శాతం ఉత్తీర్ణత



మోపాల్ : మండలంలోని బోర్గాం (పి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లాలోని ప్రముఖ పాఠశాలగా పేరుపొందింది. మంగళవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో 90శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ తెలిపారు. 240 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 215 మంది విద్యార్థులు సాధించారు. అందులో దాక్షాయని 10/10 జీపీఏ సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు.

ఇందల్‌వాయి కెజిబివిలో 100 శాతం



డిచ్‌పల్లి : ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామ శివారులో ఉన్న కెజిబివిలో పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వర్షా ఒక ప్రకటనలో తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలలు

- ఎంఈఓ ఆంధ్రయ్య
- 10జిపిఏ సాధించిన కమ్మర్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు మండల విద్యాధికారి ఆంధ్రయ్య తెలిపారు. సోమవారం వెలువడిన 2023-24 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో మొత్తం 7 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు మొత్తం కలిపి 360 మంది పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. వీరిలో 344 మంది ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌట్ పల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాసకొత్తూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనపూర్ వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమ్మర్ పల్లి విద్యార్థి ఫైజాన్ 10జిపిఏ సాధించినట్లు వివరించారు. ప్రైవేట్ పాఠశాలలో విజ్ఞాన్ జ్యోతి ఉన్నత పాఠశాలకు చెందిన వైష్ణవి అనే విద్యార్థినికి కూడా 10జిపిఏ సాధించినట్లు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 95.5 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి ఆంధ్రయ్య తెలిపారు.

జక్రాన్‌పల్లిలో 99.79 ఉత్తీర్ణత



రాజమొల్ల రాజ్ సోని కుమారి శ్రీజా రెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
పదో తరగతి ఫలితాల్లో జక్రాన్‌పల్లి మండలంలో 472 మంది పదవ తరగతి పరీక్షలు రాయగా 471 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కలిపి మొత్తం ఆరుగురు 10 జీపిఎ సాధించారని చెప్పారు. మండలంలోని పడకల్ పాఠశాలలోని శంకర్, హర్షిత 10 జీపిఎ సాధించారు. బ్రాహ్మణపల్లి గ్రామంలోని గాంధీనగర్ ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్లో ముగ్గురు 10 జీపిఎ సాధించారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులు 104 మంది పరీక్షకు హాజరు కాగా 104 ఉత్తీర్ణులై వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ఎం.మాధురి 10/10 జిపిఏ సాధించింది. ముగ్గురు 9.8 జీపిఎ సాధించగా, పది మందికి 9.7 రాగా, ఐదుగురు 9.5 జీపిఎ సాధించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి శ్రీనివాస్, ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్‌రెడ్డి, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, అందుకు కృషిచేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

మండలంలోని నల్లవెల్లి గ్రామానికి చెందిన ఎ.సాత్విక 10/10 జీపిఎ సాదించారు. మొత్తం 38 మంది విద్యార్థుల పరీక్షలు రాయగా ఒకరికి 10 సిపిఎ రాగ, 9.7 ఇద్దరు, 9.5 ఏడుగురు, 9.2 నలుగురు, 9.0 నలుగురు సాధించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ప్రిన్సిపాల్ వర్షా అధ్యాపక బృందం, విద్యార్థులను అభినందించారు.

పది మందికి పది జీపిఎ

మెండోర : పదో తరగతి ఫలితాల్లో 10 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించగా అందులో అందరూ బాలికలే ఉండటం విశేషం. పది మంది విద్యార్థినులు కూడా ప్రభుత్వ పాఠశాలలకు చెందినవారే. పోచంపాడ్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఒక్కరు, సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ పోచంపాడ్ పాఠశాలకు చెందిన వారు 7 గురు , గర్ల్స్ రెసిడెన్సియల్ దుదిగాం కాలనీ పాఠశాలకు చెందిన వారు ఇద్దరు(2) విద్యార్థినులు 10/10 జీపీఏ సాధించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలురు 131 , బాలికలు 232 మంది కాగా బాలికల్లో 232 మందికి 232 మంది బాలికలు పాస్ అవ్వగా బాలురలో 131 మంది విద్యార్థులకు 129 మంది బాలురు పాస్ కాగా పోచంపాడు ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు(2) బాలురు ఫెయిల్ అయినట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. ప్రయివేట్ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత ను సాధించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మండల పరిధిలో ఒక్క ప్రయివేట్ ఉన్నత పాఠశాల ఉండగా , 9 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. అందులో పోచంపాడు లిటిల్ ఫ్లవర్ ప్రయివేటు పాఠశాలలో వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించగా ఒక్కరు 9.5 జిపిఎ సాధించారు. బుస్సాపూర్ ఉన్నత పాఠశాల లో ఒకరు 9.3 జిపిఎ, మెండోర ఉన్నత పాఠశాలలో 9.5 ముగ్గురు , సావెల్ ఉన్నత ఉన్నత పాఠశాల లో 8.8 జిపిఎ ఇద్దరు , వెల్గటూర్ ఉన్నత పాఠశాల లో ఇద్దరు 9 జిపిఎ, దూదిగం బాయ్స్ రెసిడెన్షియల్‌లో ఏడుగురు 9.7 జిపిఎ సాధించారు.

పదిలో ప్రైవేటు ప్రభంజనం

శ్రీ విద్యాసాయి విద్యార్థుల విజయకేతనం



శ్రీ విద్యాసాయి విద్యార్థులు

కమ్మర్‌పల్లి : మండల కేంద్రం శివారులోని శ్రీ విద్యాసాయి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మంగళవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. పాఠశాలకు చెందిన 32 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. 32 మంది విద్యార్థులలో 26 మంది విద్యార్థులు 9 జిపిఏ పైగా సాధించారు. వంగరి శర్వాణి, సున్నం శ్రీనిధి, పూజారి హర్షిత్ 9.8 జిపిఏ సాధించి పాఠశాల టాపర్లుగా నిలిచారు. ఏడుగురు విద్యార్థులు 9.7, ఐదుగురు విద్యార్థులు 9.5, నలుగురు విద్యార్థులు 9.3, ఒక విద్యార్థి 9.2, ఆరుగురు విద్యార్థులు 9, ముగ్గురు విద్యార్థులు 8.8, ఇద్దరు విద్యార్థులు 8.7, ఒకరు 8.3 జిపిఏ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఏనుగు గంగారెడ్డి తెలిపారు. పాఠశాల టాపర్లుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులను అభినందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పదిలో సత్తా చాటిన విద్య హైస్కూల్ విద్యార్థులు..



విద్య హైస్కూల్ విద్యార్థులు

ఆర్మూర్ : పదవ తరగతి ఫలితాల్లో పట్టణంలోని జిరాయిత్ నగర్ విద్య హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. శకురా అంజూం 9.5 జీపిఎ, ఇక్ర ఫాతిమా 9.3 జీపిఎ, షారిక 9.3 జీపిఎ, ప్రవీణ్ 9.2 జీపిఎ, జవాద్ 9.2 జీపిఎ, కైసర్ 9.0 జీపిఎ సాధించినట్టు పాఠశాల అధినేత విద్య ప్రవీణ్ పవార్, విద్య గోపీ కృష్ణలు తెలిపారు.

పదిలో మెరిసిన నలంద విద్యార్థులు



విద్యార్థులను సన్మానించిన నలంద యాజమాన్యం

ఆర్మూర్ : పట్టణంలోని మామి డిపల్లి నలంద హైస్కూల్ విద్యారు లు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ జిపిఏ సాధించారు. 10 జిపిఏ సాధించిన లక్కారం తనుశ్రీ (10/10)ని నలంద యాజమాన్యం ప్రసాద్, సాగర్ శాలువా పుష్పగుచాలతో సన్మానించి అభినందించారు. అలాగే నోవిక(9.7), వర్షిత్(9.5), అక్షయ(9.3), కీర్తన(9.3), ఇందు(9.3), అయేషా(9.2), లిఖిత్(9.2), పావని(9.0) ఉత్తమ జీపిఏ సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రుల సమక్షంలో శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ.. గత దశాబ్ద కాలంగా 100శాతం ఉత్తీర్ణత సాధిస్తున్న ఏకైక విద్యా సంస్థ నలంద హైస్కూల్ అని తెలియజేశారు. ప్రిన్సిపాల్ సాగర్ మాట్లాడుతూ.. తమ పాఠశాల విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధిగా నేటి సమాజానికి అనుగుణంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. మంచి జీపిఎ సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు నలంద యాజమాన్యానికి అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

ర్యాంకులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులు



ఆర్మూర్ : పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు పది ఫలితాలలో విజయ ఢంకా మోగించా రని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు నందిపాటి తెలిపా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. పది ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న 09మంది విద్యార్థులు 10/10 జీపిఎ సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. 9.8 జీపిఎ 7 గురు విద్యార్థులు సాధించగా, 9.7 జీపిఎను 4గురు, 9.5 జీపిఎను 09 మంది, 9 ఆపైన జీపిఎ సాధించిన విద్యార్థులు 43 మంది అని వారు తలిపారు. ఈ సందర్భంగా అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు, ప్రైమరీ కో ఆర్డినేటర్ ప్రసన్న, ప్రీ ప్రైమరీ కో ఆర్డినేటర్ శ్రీ విద్య, డీన్ సంతోష్, సి ఇంచార్జి రాకేష్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టెన్త్ జీపీఏలో కృష్ణవేణి విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను సన్మానించిన కృష్ణవేణి యాజమాన్యం

బాల్కొండ : మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. ఈ 2023-24 విద్యా సంవత్సరంలో పాఠశాల నుండి 85 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయగా 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ విజయ కర్ణన్, డైరెక్టర్లు కోటగిరి భానుచందర్, ఆకుల లక్ష్మణ్ తెలిపారు. బి. శృతి, జవెరియ బేగం, హర్షిత, సాయిచరిత, శ్లోక, ఆరాధ్య, ఖుషి, రాజకుమార్ లు 10/10 జీపీఏ సాధించినట్లు వారు వివరించారు. బాల్కొండ మండల స్థాయిలో తమ పాఠశాల నుండి 8 మంది విద్యార్థులకు 10/10 జీపీఏ రావడం విశేషం అన్నారు.

పదిలో ఆక్స్‌ఫర్డ్ పాఠశాలకు ర్యాంకుల పంట



విక్టరి సింబల్ చూపిస్తున్న విద్యార్థులు

ఆర్మూర్ : పట్టణ శివారులోని గాంధీనగర్‌లోగల ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్సి ఫలితాల్లో ముగ్గురు విద్యార్థులు 10 జీపీఏ సాధించి 40 మంది విద్యార్థులకుగాను అందరూ ఉత్తీర్ణులు అయి ప్రభంజనం సృష్టించారు. మొత్తం 40 మంది విద్యార్థుల్లో సోనీ కన్వర్, శ్రీజ, రమోలా రాజ్ 10 కి 10 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో ఉత్తీర్ణత పొందారు. చిన్నారి 9.8. జిపిఎ సాధించగా శ్రావ్య శ్రీ 9.7, లిఖిత 9.7, అరుణ్ 9.7, ప్రణీందర్ 9.7 సాధించారు. శ్రీనిధి 9.5, ఓంకార్ గౌడ్ 9.5, నిఖిల్ 9.5 సాధించగా మిగిలిన విద్యార్థులందరూ ఉత్తీర్ణులై 100 ఉత్తీర్ణత శాతాన్ని సాధించారు. 9.7 జిపిఏ ఆ పైగా జిపిఏ సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మానస గణేష్ పాలనాధికారిణి పద్మ వైస్ ప్రిన్సిపల్ రమేష్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంకాపూర్ భార్గవి విద్యానికేతన్ విద్యార్థిని ప్రతిభ....

పదవ తరగతి ఫలితాల్లో 100 ఉత్తీర్ణత సాధించినట్టు మండలంలోని అంకాపూర్ భార్గవి విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ ప్రగతి పట్వారి తెలిపారు ..9.8 మొదటి స్థానంలో అక్షయ అనే విద్యార్థిని ఏ గ్రేడ్ పొందినట్టు తెలిపారు.

వాసులో ఉత్తమ ఫలితాలు



నిజామాబాద్ సిటీ: 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో వాసు పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులయ్యారని పాఠశాల కరస్పాండెంట్ కర్నాటి వాసు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్.మధు 9.7, సి.హెచ్. వైష్ణవి 9.5, ఎమ్.అస్మిత 9.3, కె.అఖిల, ఎస్.మనోజ్ 9.2, ఎస్. కృషి తేజ 9.0 అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించారన్నారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించుటకు ఎంతో కృషిచేసిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

మహాత్మా జ్యోతిబాపూలే విద్యార్థుల సంచలన ఫలితాలు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామ సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థులు సంచలన ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మణిదీప్తి మాట్లాడుతూ.. మొత్తం 67 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అలాగే 10 మంది విద్యార్థులు స్వాతిక, సాత్విక, విశిష్ట, పూజ, నవోదయ, తనుశ్రీ, స్పందన, ముక్తవాలి, శ్రేయ, సుగంధిని 10/10 జీపిఎ సాధించినట్లు తెలిపారు. 48 మంది విద్యార్థులు 9.0 కంటే ఎక్కువ మార్కులు సాధించినట్లు సూచించారు. సంచలన ఫలితాలు సాధించడం పట్ల పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించండి

- బాణాపూర్‌లో ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-లింగంపేట్

జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ మండల నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండలంలోని బాణాపూర్, బాణాపూర్ తండాలో బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిందని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోటే సాధ్యమైందన్నారు. ఇప్పటికైనా ప్రజలు అమూల్యమైన ఓటును బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదని వారు ఓటర్లకు వివరించారు. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు దివిటి రమేష్, మాజీ ఎంపీపీ ముదాం సాయిలు, సాయికిరణ్, నరసింహులు, గ్రామ కమిటీ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పదిలో బాలికలదే పైచేయి

నవతెలంగాణ-లింగంపేట్/భిక్కనూర్


లింగంపేట్ టాఫర్ కృష్ణవేణి

పదో తరగతి ఫలితాల్లో బాలికల పైచేయి సాధించారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన కృష్ణవేణి 9.8 జీపిఎ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. మండలంలో 94.51 ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 16 ఉన్నత పాఠశాలలకు గాను 546 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాయగా 516 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 263, బాలురు 253మంది ఉత్తీర్ణులయ్యారు. లింగంపేట్ బాలికలు ఉన్నత పాఠశాల 50 మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా 48 మంది ఉత్తీర్ణులయ్యారు. ఐలాపూర్ గ్రామానికి చెందిన కృష్ణవేణి 9.8 జీపిఎ సాధించే మండల టాపర్‌గా నిలిచారు. సౌమ్య 9.7, లాస్య 9.5 జీపిఎ సాధించారు. కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల 44 మంది విద్యార్థులకు గానూ 41 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో స్రవంతి 9.7, శృతిక 9.0, మౌనిక 8.8 జీపిఎ సాధించారు. మైనార్టీ గురుకుల పాఠశాల 28 మందికి 28 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈశ్వర్‌గౌడ్ 9.5, మస్తాన్ 9.2, సమీర్ 9.0 జీపిఎ సాధించారు. బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో 72 మందికి 72 మంది ఉత్తీర్ణులయ్యారు. స్పందన 9.5, సాహితీ 9.3 జీపిఎ సాధించారు. బాలుర ఉన్నత పాఠశాల లింగంపేట్ 93 మందికి 92 మంది ఉత్తీర్ణులయ్యారు. అర్చన కుమార్ 9.3, మహేష్ 9.2, జాన్సన్ 9.2 జీపిఎ సాధించారు. భవానిపేట్‌లో 43 మందికి గానూ 38 మంది ఉత్తీర్ణులయ్యారు. కార్తిక 9.2, అస్మత 8.8, అక్షయ 8.7, అపర్ణ 8.7 జీపిఎ సాధించారు. శెట్టిపల్లిలో 24 విద్యార్థులకు 18 మంది ఉత్తీర్ణులయ్యారు. రజిత 8.3 సాధించింది. శెట్టిపల్లి సంగారెడ్డిలో 28 మంది విద్యార్థులకు గానూ 25మంది ఉత్తీర్ణులయ్యారు. నాగరాజు 8.2, శివకుమార్ 8.2 సాధించారు. పోల్కంపేట్ 23 విద్యార్థులగాను 21 మంది ఉత్తీర్ణులయ్యారు. రవి 9.2, అక్షయ 9.5, వెంకటేష్ 8.7 సాధించారు. పర్మళ్ల 29 మందికి గాను 29 మంది ఉత్తీర్ణులయ్యారు. 100శాతం ఉత్తీర్ణత సాధించారు. శేషలత 9.3, గంగోత్రి 9.2 సాధించారు. లింగంపల్లిలో 11 మందికి 9 మంది ఉత్తీర్ణులయ్యారు. దీన 8.8, సింధుజ 8.5 జీపీఏ సాధించారు. మండల టాపర్‌గా నిలిచిన కృష్ణవేణిని మండల విద్యాధికారి రామస్వామి, ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

పదిలో ప్రభుత్వ విద్యార్థుల ప్రభంజనం

భిక్కనూర్ : మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, మహాత్మ జ్యోతిబాపూలే, కస్తూర్బా పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. భిక్కనూర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 8.8 ప్రమోద్ మార్కులు సాధించగా 96.70శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 9.3 వైష్ణవి, భూమిక మార్కులు సాధించగా 81.96 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. బస్వాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9.0 సనా మరియన్ 93.93శాతం ఉత్తీర్ణత, కాచాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9.0 అంజాగౌడ్ 100శాతం ఉత్తీర్ణత, తిప్పాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8.8 శ్రీ హర్షిని 100శాతం ఉత్తీర్ణత, జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10/10 సనా 91శాతం ఉత్తీర్ణత, భాగిర్థిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8.3 రమ్య 82శాతం ఉత్తీర్ణత, పెద్ద మల్లారెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 9.5 ధీరజ్, చంద్రలేఖ, లక్ష్మణ్ 90.70శాతం, పెద్ద మల్లారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9.5 శ్రావణి 100శాతం ఉత్తీర్ణత, జంగంపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో 9.7 హాన్సిక 100శాతం ఉత్తీర్ణత, జంగంపల్లి గ్రామ శివారులో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో 10/10 జీపిఎ మార్కులు 10 మంది విద్యార్థులు సాధించగా 100శాతం ఉత్తీర్ణత, సాధించినట్లు ఆయా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని సంచలన ఫలితాలు సాధించి మండలంలో ప్రభంజనం సృష్టించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తూ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

74 శాతం ఉత్తీర్ణత..

నవతెలంగాణ-గాంధారి

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగత 107 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 79 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 74శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు తెలిపారు. గోపాలకృష్ణ అనే విద్యార్థి 9.5 సాధించినట్లు తెలిపారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పెసరి సాయిలు, మాజీ వీడీసీ అధ్యక్షులు కుమ్మరి రాజు, మున్నూరు కాపు సంఘం మండలాధ్యక్షులు కాశీనాథ్, సదాశివనగర్ సొసైటీ డైరెక్టర్ సంజీవ్‌లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకంటి సంగారెడ్డి, కాంగ్రెస్ జిల్లా సేవాదల్ అధ్యక్షుడు బొంబోతుల లింగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టిఎస్ఎన్ఆర్ ప్రభుత్వ పాఠశాల..

90 శాతం ఉత్తీర్ణత..

నవతెలంగాణ-కామారెడ్డి

బిబిపేట్ మండల కేంద్రంలోని తిమ్మయ్యగారి సుశీల నారాయణరెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్షలలో 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిఎస్ఎన్ఆర్ పాఠశాలకు చెందిన రత్నగిరి సారికగౌడ్ మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షలలో 10/10 జీపిఎ సాధించిందన్నారు. పాఠశాలలో 131 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 118 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. తెలుగు మీడియంలో 35మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 25మంది విద్యార్థులు పాసయ్యారని 70 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. ఇంగ్లీష్ మీడియంలో 96 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 93 మంది విద్యార్థులు పాసయ్యారని, 97 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. బిబిపేట్ మండలంలోని జనగామ గ్రామానికి చెందిన తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి కృషి వల్లనే విద్యార్థులు ఈ విధంగా ర్యాంకులు సాధించడం సాధ్యమైందన్నారు. సుభాష్‌రెడ్డికి విద్యార్థుల తరఫున మా తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

మాతృశ్రీ విద్యార్థుల విజయ దుందుభి

నవతెలంగాణ-బోధన్

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పట్టణంలోని మాతృశ్రీ హైస్కూల్ విద్యార్థులు వారి విజయదుందుభిని మోగించారు. 8 మంది విద్యార్థులు 10/10 జీపిఎ సాధించగా, ఏడుగురు విద్యార్థులు 9.8 జీపిఎ సాధించారు. అలాగే 8 మంది విద్యార్థులు 9.7 జీపిఎ సాధించగా, పదిమంది విద్యార్థులు 9.5 జీపిఎ సాధించారు. అలాగే 64 మంది విద్యార్థులకు 9.0 పైగా జీపిఎ సాధించి విజయకేతనం ఎగురవేశారు. మొత్తం 96శాతం తమ పాఠశాల ఉత్తీర్ణత సాధించిందని కరస్పాండెంట్ దిగంబర్ తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన రాకాసిపేట్ హైస్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-బోధన్

పట్టణంలోని రాకాసిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ) విద్యార్థులు మంగళవారం విడుదలైన పది ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ పాఠశాలలో 116 మంది పరీక్షలకు హాజరుకాగా, అందులో 93 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వారిలో కిరణ్ 9.2 జీపిఎ, పల్లవి 9.0, షిఫా 9.0, మహేక్‌బేగం 9.0, టి.అజయ్ 8.8 జిపిఎ సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచారు. పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను హెచ్ఎం బాలచంద్రం, ఉపాధ్యాయులు అభినందించారు.

పదిలో ప్రభుత్వ పాఠశాలల విజయభేరి

- మూడు హైస్కూళ్లలో 100శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ జీపిఎ సాధించి ప్రభంజనం సృష్టించారు. బోధన్, సాలూర ఉమ్మడి మండలంలో 690 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 289 మంది బాలురు 291 మంది బాలికలు పాసయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో 84.05శాతం ఉత్తీర్ణత నమోదైంది. అలాగే మహాత్మ జ్యోతిబాపూలే సాలూరా పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు 10/10 జీపిఏ సాధించి పాఠశాలకు పేరు సాధించారు.

100శాతం ఉత్తీర్ణత పాఠశాలలు..

మండలంలోని మారుమూల గ్రామమైన కోప్పర్గ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో 11 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 11 మంది ఉత్తీర్ణత సాధించి 100శాతం పాస్ అయినట్లు తెలిపారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎరాజ్‌పల్లిలో 23 మంది, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 33 మంది విద్యార్థులు పరీక్షలు రాసి 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

నవతెలంగాణ-మద్నూర్

ఉమ్మడి మండలంలో 10వ తరగతి పరీక్షల్లో ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో 9.8 జిపిఏ ర్యాంక్ సాధించారు. మద్నూర్ ఉమ్మడి మండలంలో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు 16 ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.

రామారెడ్డిలో 92.89శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలో 12 పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పదవ తరగతిలో 92.89శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి యోసేఫ్ తెలిపారు. మండలంలో 394 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే, 366 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. జిల్లా పరిషత్‌కు చెందిన నందిని, ఉప్పల్వాయి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన అఖిల్, పోసానిపేటకు చెందిన నిఖితారెడ్డి, ప్రణవి 9.2 జీపిఎ సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచారని ఆయన తెలిపారు.

మండల టాపర్లుగా ముగ్గురు


అక్షిత


మానస


కరీమా బేగం

నవతెలంగాణ-రెంజల్

మండల టాపర్లుగా అక్షిత (రెంజల్), కరీమాబేగం (బోర్గం), మానస (బాగేపల్లి) 9.7 జీపిఎ సాధించి మండల టాపర్లుగా నిలిచారని మండల విద్యాశాఖ అధికారి గణేష్‌రావు తెలిపారు. మండలంలో 380 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాయగా, 373 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండల వ్యాప్తంగా 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఆయన పేర్కొన్నారు.

100శాతం ఉత్తీర్ణత సాధించిన 'లయోలా'


రిషిత


ఫాతిమా


నక్షత్ర


సలీం


అక్షయ

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రంలోని లయోలా పాఠశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షలలో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు విభిచారి తెలిపారు. లయోలా పాఠశాలకు చెందిన ఎం.అక్షయ, బిఎస్ నక్షత్ర, ఒనేజ ఫాతిమా, మలిహా సలీం, రిషిత 10 జీపిఎ సాధించారని అన్నారు. వీరితోపాటు 9.8 జీపిఎ ఆరుగురు, 9.7 జీపిఎ 9 మంది విద్యార్థులు సాధించడమే కాక 67 మంది విద్యార్థులు 9.0లకు పైగా జీపిఎ సాధించారని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులను అభినందిస్తూ వారికి సహకరించిన వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, యజమాన్య సభ్యులకు విభిచారి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్కిడ్స్ పాఠశాల.. 100 శాతం ఉత్తీర్ణత


భువన సింధు


బింధు ప్రియ


తన్మయి


విజ్ఞశ్రీ


సంకీర్తరెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రంలోని ఆర్కిడ్స్ పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్ సిహెచ్ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్ సిహెచ్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ పాఠశాలకు చెందిన ఈ భువన సింధు 10 జీపిఎ, వి.బిందుప్రియ 9.8, కె.తన్మయి 9.8, ఎస్.వైజ్ఞశ్రీ 9.8, బి.సంకీర్త 9.7, సాధించారని వారికి, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

పదిలో శ్రీ విజయసాయి హైస్కూల్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ


సిహెచ్ కీర్తన,


సిహెచ్.మహిమా చౌదరి


వై.మేరీ అశ్వితరెడ్డి


ఏ.శ్రీష


బి.వైష్ణవి

నవతెలంగాణ-బోధన్

పట్టణంలోని శ్రీ విజయ సాయి హైస్కూల్ విద్యార్థులు పది ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వారిలో 12 మంది విద్యార్థులు 10/10 జీపిఎ సాధించారని పాఠశాల కరస్పాంటెండెంట్ కృష్ణ మోహన్ తెలిపారు. సిహెచ్ కీర్తన, సిహెచ్.మహిమా చౌదరి, వై.మేరీ అశ్వితరెడ్డి, ఏ.శ్రీష, బి.వైష్ణవి, ఏ.ధనుంజయ, ఎం.హరికృష్ణ, ఎం.లక్ష్మీకాంత్, లోకేష్ పటేల్, బి.మణిచంద్ర, కే.సత్యనారాయణ 10/10 జీపిఎ సాధించగా.. పాఠశాలలో 98.89శాతం ఉత్తీర్ణత శాతం నమోదైందని ఆయన తెలిపారు.

ప్రజ్ఞ శ్రీ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం









నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలో గల ప్రజ్ఞ శ్రీ హైస్కూల్ విద్యార్థులు పది పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. నలుగురు విద్యార్థులు 10/10 జీపిఎ, మరో నలుగురు విద్యార్థులు 9.8 జీపిఎ, అలాగే పది మంది విద్యార్థులు 9.7, 39 విద్యార్థులు 9.0 జిపిఏ సాధించి ప్రభంజనం సృష్టించారు. దాసరి సింధుజ 10/10, బుర్రసాక్షి 10/10, ఇనాందార్ రాధిక 10/10, బిర్దార్ రోహిత్ 10/10 జీపిఎ సాధించి ప్రభంజనం సృష్టించారు. పాఠశాలలో 99శాతం ఉత్తీర్ణత నమోదయిందని, పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు కరస్పాంటెండెంట్ లతారాజు అభినందించారు.

శ్రీ వాసవి హైస్కూల్ ప్రభంజనం





నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలో శ్రీ వాసవి ప్రైవేట్ హైస్కూల్ పదో తరగతి పరీక్షల్లో ప్రభంజనం సృష్టించారు. బి.సుశాంత్ 9.5 జీపిఎ సాధించారు. మరో ఇద్దరమ్మాయిలు జి.మయూరి 9.2, కె.అశ్విని 9.2 జీపిఎ సాధించగా, మరో 9మంది విద్యార్థులు 9 జీపిఎ సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ ఉమాకాంత్ విలేకరులకు తెలియజేశారు. ఈ పాఠశాల విద్యార్థి 9.5 జీపిఎ సాధించినందుకు పాఠశాల ఉపాధ్యాయుల కృషికి తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

పదిలో మాట్రిక్స్ పాఠశాల ప్రభంజనం



నవతెలంగాణ-వర్ని

పదో తరగతి ఫలితాల్లో వర్ని మండల కేంద్రంలో మ్యాట్రిక్స్ హైస్కూల్ 113 మంది విద్యార్థులకు గాను 103 మంది విద్యార్థులు పలు జీపిఏలతో ఉత్తీర్ణత పొందారు. అమూల్య విద్యార్థిని 10/10 జీపిఎతో మండల టాపర్‌గా నిలిచింది. ప్రభుత్వ పాఠశాల రుద్రూర్ కేజీబీవి ఒకరికి 9.8 జీపిఎ సాధించారు. చందూర్ మండలం విక్టరి హైస్కూల్ విద్యార్థి అర్షిత 10/10 జీపిఎ సాధించింది. చందూర్, మోస్రా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 9.7 జీపిఎ మార్కులు సాధించారు. ఉమ్మడి మండలాల్లో బాలికలే ముందంజలో ఉన్నారు.

పదిలో చైతన్య విద్యార్థుల 100శాతం ఉత్తీర్ణత



నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణంలోని చైతన్య విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ రేణుకుమార్, ప్రధానోపాధ్యాయులు అశోక్ యాదవ్ తెలిపారు. పదవ తరగతిలో 9.3 బాల్‌త్రేకర్, 9.2 సాహితీ, 9.2 మీనాక్షి, 9.2 శృతి మార్కులు సాధించగా 9.0 కంటే ఎక్కువ మార్కులు 6 విద్యార్థులకు వచ్చినట్లు తెలిపారు. మొత్తం 22 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100శాతం ఉత్తీర్ణత సాధించగా, గత 15 సంవత్సరాల నుంచి 100శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు తెలిపారు.

పదిలో 94.4 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో, ప్రయివేట్ పాఠశాలలో 94.4 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాదించినట్లు మండల విద్యాధికారి దేవీసింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థుల పరీక్షలు నిర్వహించేందుకు గాను బాలుర ఉన్నత పాఠశాలతో పాటు బాలికల ఉన్నత పాఠశాలలను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేయటంతో 518 విద్యార్థులు పరీక్షలలో పాల్గొనగా 489 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

100శాతం ఉత్తీర్ణత గురుకుల బాలికల పాఠశాల





నవతెలంగాణ-ఎడపల్లి

మండల పరిధిలోగల తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల బాలికలు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. 70 మంది బాలికలకు గాను 70 మంది బాలికలు ఉత్తీర్ణత పొందారు. పదవ తరగతిలో నితీష, రమ్య అనే విద్యార్థులు 10/10 జీపిఎ సాధించినట్లు తెలిపారు. ఉపాధ్యాయ బృందం, కళాశాల పాఠశాల ప్రిన్సిపాల్ సువాసినిరెడ్డి ఆ విద్యార్థులను అభినందించారు.

పదిలో ప్రతిభ చూపిన ఆర్ఆర్ విద్యార్థులు

నవతెలంగాణ-కామారెడ్డి

పాల్వంచ మండలంలోని పాల్వంచ మర్రి వద్ద పదవ తరగతి ఫలితాల్లో ఆర్ఆర్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి తెలిపారు. పదవతరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. కె.లిఖిల్‌గౌడ్ 10.10, వి.అక్షిత 9.8, జి.వైష్ణవి 9.7, టి.దీక్షిత 9.7 అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని వివరించారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఖిల్లా డిచ్‌పల్లి మాజీ సర్పంచ్ రూప్‌సింగ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ జిల్లా యువ నాయకులు, జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను, కేసీఆర్ నాయకత్వాన్ని, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కోరారు. బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపే ధ్యేయంగా పని చేయాలని జగన్ మోహన్ సూచించారు. పార్టీలో చేరిన వారిలో మోహన్ నాయక్, సుమన్, శ్రీను శేనియా గణేష్, శత్రు, గద్దర్ తదితరులు ఉన్నారు.

మేడే పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని గన్నారం గ్రామంలో మంగళవారం మే డే పోస్టర్‌ను ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి జేపీ గంగాధర్ పంచాయతీ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు 26 వేల వేతనం ఇవ్వాలని ఉన్నప్పటికీ తెలంగాణ సర్కార్ అమలు చేయడం లేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గడిచిన 10 ఏళ్ల నుంచి విద్యార్థులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోడీ ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. దేశంలోని సంపద ఆదాని, అంబానీలకు కట్టబెట్టి దేశ ప్రజలకు చేసిందేమి లేక రాముడి పేరుతో ఓట్లు అడుగుతున్నారని, మతాల పేరుతో దేశ ప్రజలను మానసికంగా ఒత్తిడి తీసుకొచ్చి మతం రంగు పోస్తున్నారని విమర్శించారు. నల్ల డబ్బు బయటకు తీస్తానని, ఇంటికి 15 లక్షల చొప్పున బ్యాంకుల్లో వేస్తానని ప్రజలను మోసం చేసిన మోడీకి ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో దుబ్బాక మోహన్, మల్లయ్య, లక్ష్మి ,మహేష్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ, వైకుంఠధామాన్ని పరిశీలించిన డిఎల్‌పిఓ



నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో మంగళవారం ఆర్మూర్ డిఎల్ పిఓ శివ క్రిష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన నర్సరీని, వైకుంఠధామాన్ని, పల్లె ప్రకృతి వనాన్ని, డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నర్సరీ నిర్వాహకులకు సూచించారు. వైకుంఠధామంలో అంత్యక్రియల కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన ఆయన ప్రజలు వచ్చి సేద తీరేలా ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామంలో సేకరించిన చెత్తను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్ కు తరలించాలని, గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. అంతకుముందు ఆయన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఆదాయవ్యయాల గురించి కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి సదాశివ్, పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్, తదితరులు ఉన్నారు.

సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అఖిల భారత మహాసభలు విజయవంతం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అఖిల భారత మహాసభ (2024) ఇటీవల విజయవంతంగా ముగిసిందని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ప్రకటించిందని సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్‌లో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల పాపయ్య మాట్లాడుతూ పార్టీలో పని చేస్తున్న 14 రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతినిధులు ఆయా రాష్ట్రాల మహాసభలో ఎన్నుకున్న వారు కేంద్ర మహాసభలో పాల్గొన్నారని తెలిపారు. పీఒఆర్, ప్రస్తుత పరిస్థితులు, కార్యక్రమం, పంథా లను ఏకగ్రీవంగా ఆమోదించినట్టు చెప్పారు. నూతన ప్రజాసామిక విప్లవాన్ని సాధించటానికి విప్లవ పంథాను పార్టీ మహాసభ ఆమోదించిందని,భారత ప్రజల విప్లవ పోరాటాల అనుభవాలను పంథాకు ప్రాథమిక పునాదిగా చేసుకున్నట్లుగా పంథా డాక్యుమెంట్ లో పేర్కొన్నదని అన్నారు. ఈ మహాసభలు ప్రజా ఉద్యమాలు చేయడానికి తోడ్పడతాయని అన్నారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా నాయకులు వేల్పూర్ భూమయ్య, డివిజన్ నాయకులు శివకుమార్ ,జెల్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

మేడేను వాడవాడలా ఘనంగా జరపండి

ఐఎఫ్‌టీయూ శ్రామిక స్పందన రాష్ట్ర అధ్యక్షులు ఎస్. సుధాకర్

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న సుధాకర్

138వ మేడేను వాడవాడలా ఘనంగా జరపాలని ఐఎఫ్‌టీయూ శ్రామిక స్పందన రాష్ట్ర అధ్యక్షులు ఎస్. సుధాకర్ మంగళవారం పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం తమ హక్కుల కోసం, శ్రమకు తగిన వేతనం, 8గంటల పని దినం కోసం హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించిన రోజు మేడేను స్ఫూర్తిగా తీసుకొని మోడీ ప్రభుత్వ నిరంకుశత్వ విధానాలపై పోరాడాలని అన్నారు. కులం, మతం పేరుతో ప్రజలు, కార్మిక వర్గం మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ వైశ్యామ్యాలను పెంచి పోషిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ఆదాని, అంబానీలకు మోడీ ధారాదత్తం చేస్తూ వారి ఆదాయాలు పెంచడానికి అహర్నిశలు కృషి చేస్తుందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల ఒకవైపు భారం మోపడంతో సామాన్యుల ఆదాయాలు తరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక 49 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను యాజమాన్యాలకు అనుకూలంగా తెచ్చారని విమర్శించారు. 2019 రోడ్డు రవాణా సేఫ్టీ బిల్లు డ్రైవర్ల వృత్తికి మరణ శాసనంగా మారిందని అన్నారు. దేశంలో 45 కోట్ల పైగా ఉన్న అసంఘటిత రంగ కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. వీరిని గద్దెదించాలని ప్రజలను కో రారు. ఈ కార్యక్రమంలో భారత రైతు-కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు.బొట్ల రాజు , శ్రీనివాస్ భారత రైతుకుల సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లోనూ వసతి గృహాలను తెరిచి ఉంచాలి : గిరిజన శక్తి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ గిరిజన శక్తి ఆధ్వర్యంలో వేసవికాలంలో తెలంగాణ యూనివర్సిటీలోని వసతి గృహాలను తెరిచి ఉంచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనివర్సిటీ గిరిజన శక్తి అధ్యక్షుడు శ్రీను రాథోడ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూనివర్సిటీలో చదివే విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న కారణంగా వేసవికాలంలో వారికి ఇబ్బంది కలగకుండా వసతి గృహాలను తెరిచి ఉంచాలని, అదేవిధంగా మెస్ బిల్లులు కూడా యూనివర్సిటీయే భరించాలని కోరారు. అంతేకాకుండా వైఫై, వాటర్ సౌకర్యాలను యథావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మోహన్ నాయక్, ప్రవీణ్ కుమార్, మొసిన్, రాము తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ పోటీల్లో పతకాలు అందుకున్న జిల్లా క్రీడాకారులు

నవతెలంగాణ-ఆర్మూర్



పతకాలు అందుకున్న క్రీడాకారులు

ఈనెల 28 నుండి 30 వరకు కర్ణాటక రాష్ట్రం తుంకూర్ లో జరిగిన 3వ జూనియర్ సౌత్ జోన్ జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టు ప్రథమ స్థానం, బాలుర జట్టు ద్వితీయ స్థానం సాధించడంలో జిల్లా క్రీడాకారులు కీలకపాత్ర పోషించి పలువురి ప్రశంసలు అందుకున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ మంగళవారం తెలిపారు.

పతకాలు అందుకున్న జిల్లా క్రీడాకారులు..

బాలికల విభాగంలో జె. వైశాలి, జి.సాత్విక, జి శ్రావిక,టి నేహా శ్రీ (సాంఘిక సంక్షేమ కళాశాల సుద్దపల్లి), ఎస్. సౌమ్య రాణి (సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల తాడ్వాయి), ఎన్.వైశాలి (సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ఆర్మూర్), బాలుర విభాగంలో సిద్ధార్థ (సత్యశోధక్ పాఠశాల సిరికొండ), తిరుపతి (సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఉప్పల్వాయి), బాలికల విభాగంలో జూనియర్ సౌత్ జోన్ బెస్ట్ ఆల్ రౌండర్ ప్లేయర్‌గా జె వైశాలి ప్రత్యేక బహుమతిని అందుకుంది.

పతకాలు అందుకున్న జిల్లా క్రీడాకారులను అలాగే బెస్ట్ ఆల్ రౌండర్ జై వైశాలిని రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కే శోభన్ బాబు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ విద్యా సంస్థల స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్ రామ లక్ష్మయ్య, నోడల్ ఆఫీసర్ శేషు కుమారి, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, జిల్లా స్కూల్ గేమ్స్ కే సంగీతరావు, జిల్లా సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి నీరజ రెడ్డి, సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపల్ వాల్గట్ నర్సయ్య, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు టి విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు జైడి రాజ్ కుమార్, జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్ వినోద్, జిల్లా సాఫ్ట్ బాల్ సంఘ సంయుక్త కార్యదర్శులు మర్కంటి సుజాత, చిప్ప నవీన్ సభ్యులు నల్లూరి లత, స్వప్న , జోష్న, మానస, భాగ్య, జిల్లా కోచ్ లు ఈ నరేష్ ,వేముల మౌనిక అభినందించారు.

మగ్గిడి పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం

మండలంలోని మగ్గిడి పాఠశాలలో వేసవి వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభం మంగళవారం ప్రారంభించారు. వేసవి సెలవుల సందర్భంగా మగిడి పాఠశాల క్రీడా మైదానంలో 15 రోజులపాటు వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభమైందని వాలీబాల్ కోచ్ పాఠశాల పి ఈటి మధు తెలిపారు. ఇందులో క్రీడాకారులు రాష్ట్ర జాతీయస్థాయిలో పాల్గొనే విధంగా శిక్షణ ఇస్తానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, సభ్యులు, ప్రధానోపాధ్యాయురాలు హరిత, క్రీడాకారులు పాల్గొన్నారు.

కార్మికుల ఉపాధి భద్రతకోసం

138వ మేడే స్ఫూర్తితో పోరాడుదాం

తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

కార్మికుల ఉపాధి భద్రతకోసం 138వ మేడే స్ఫూర్తితో పోరాడుదామని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దాసు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఉపాధి భద్రత, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, మోడీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలను విరమించుకోవాలని డిమాండ్‌తో 138 వ మేడే ను నిర్వహించాలని తెలిపారు. స్వతంత్ర భారతంలో స్వచ్ భారత్ పేరుతో స:వయి కార్మికులను 12 గంటలు పని చేయించేలా మోడీ సర్కార్ చేస్తోందని ఆయన తెలిపారు. మండలకేంద్రంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 2016 అక్టోబర్ 26న సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చిందన్నారు. మోడీ సర్కార్ అమలు చేయకుండా మోసం చేసిందని ఆయన అన్నారు. పెద్ద నోట్లను రద్దు చేసి నల్లధనాన్ని బయటకు తీసి పేదలకు పంచుతామని నమ్మించి, రెండు దఫాలు అధికారం అనుభవించిన బిజెపి స్వదేశీ పరిశ్రమలను దెబ్బతీసిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను బహిరంగంగా వేలం వేస్తూ, కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ, కార్మికుల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 50 కోట్ల మంది కార్మికుల్లో 45 కోట్ల మందికి పిఎఫ్, ఈఎస్ఐ చట్టాలు అమలు చేయకుండా మోడీ ప్రభుత్వం సుస్థిర పాలన అంటే ఎలా నమ్మాలని ఆయన ప్రశ్నించారు. అబద్దాలతో పుక్కిటి పురాణాలతో, ప్రజల్ని మోసగించే విధానాలతో తిరిగి ఎన్నికల్లో పాల్గొంటుందని, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బిజెపికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని దాసు కార్మికులకు కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సొప్పరి గంగాధర్, బండి సాయన్న, ముజ్జు, సాయన్న, సర్వర్ లక్ష్మి రాజగంగు, భూదేవి, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేకి బిజెపి ప్రభుత్వాన్ని ఓడించండి

ఇండియా కూటమి అభ్యర్థులను బలపరచండి
ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రైతు వ్యతిరేకి బిజెపి ప్రభుత్వాన్ని ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థులను బలపరచి భారీ మెజార్టీతో విజయం సాధించే విధంగా చూడాలని ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య విజ్ఞప్తి చేశారు. మంగళవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం గత 10 ఏళ్ళ కాలంలో భారత వ్యవసాయ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, రైతులకు గిట్టుబాటు ధరలు రాలేక కనీసం మద్దతు ధరలు సైతం పొందలేక పోయారని అన్నారు. వ్యవసాయ రంగంలో తెచ్చిన మూడు నల్ల చట్టాలు రైతు మెడకు ఉరి తాడు బిగించిందన్నారు. లక్షలాది మంది రైతులు 14 నెలల కాలం నుండి మూడు చట్టాల రద్దుకు సుదీర్ఘమైన పోరాటం వల్ల మోడీ ప్రభుత్వం దిగి వచ్చి చట్టాలను వేనుకకు తీసుకుందని వివరించారు. ఈ ఉద్యమంలో 750మంది రైతులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుఉద్యమానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేక మోసం చేసిందని విమర్శించారు. ఎంఎస్‌పి మద్దతూ ధరల చట్టాన్ని తీసుకరావడంలో విఫలం అయిందన్నారు. పంటలకు ధరలు రాక, పంటకు పెట్టుబడి ఖర్చులు పెరిగి రైతు అప్పుల సుడిగుండంలో చిక్కుకొని ఆత్మ హత్యల పాలయ్యారని పేర్కొన్నారు. పచ్చనిపంట భూములనుండి రైతును బేదాకల్ చేసి ఆ భూములను పారిశ్రామిక వేత్తలను ఆదాని, అంబానిలకు కట్టబెడుతున్నారని అన్నారు. అందుకు గాను బిజెపి ప్రభుత్వని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను బలపరచాలని భూమయ్య కోరారు. కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవస్వామి, పివైఎల్ ఉపాధ్యక్షులు సాయినాథ్, జిల్లా నాయకులు దాస్ తదితరులు పాల్గొన్నారు.

రేఖకు డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి/మెండోరా



డాక్టరేట్ అందుకుంటున్న రేఖ

తెలంగాణ విశ్వవిద్యాలయంలో వృక్షశాస్త్ర విభాగంలో కె. రేఖకు మంగళవారం జరిగిన వైవా-వోస్ కార్యక్రమంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రొఫెసర్ ఎం. మమత పర్యవేక్షణలో రేఖ "స్టడీస్ ఆన్ ఆర్బస్క్యూలర్ మైకోరైజల్ ఫంగి అండ్ యాంటిమైక్రోబియల్ యాక్టివిటీ ఆఫ్ కెథరాంథస్ రోజియస్ ఎట్ నిజామాబాద్ డిస్ట్రిక్ట్, తెలంగాణ" అనే అంశంపై పరిశోధక గ్రంథాన్ని తెలంగాణ వర్సిటీకి సమర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ కె. శైలజ ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా వ్యవహరించారు. కాగా రేఖ తన పరిశోధనలో మైకోరైజల్ శిలీంద్రాలు బిళ్ళగన్నేరు మొక్క పెరుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతాయని, ఈ మొక్క మంచి ఔషధ విలువలను, సూక్ష్మజీవులను చంపే గుణాన్ని కలిగి ఉన్నట్టు తన పరిశోధనలో తేలిందని తన పరిశోధన ఫలితాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పరిశోధక విద్యార్థిని రేఖ పరిశోధన ఫలితాలపై సంతృప్తి చెంది తెలంగాణ యూనివర్సిటీ అధికారులు ఆమెకు డాక్టరేట్ అవార్డును ప్రకటించారు. కార్యక్రమంలో టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. యాదగిరి, అభినందించగా సైన్స్ డీన్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్. ఆరతి, వృక్షశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఎమ్. అరుణ, బివోఎస్ ప్రొఫెసర్ విద్యావర్ధిని, డాక్టర్ ఎ.ఎ. హలీమ్ ఖాన్, డా. దేవరాజు శ్రీనివాస్, డా. వి. జలంధర్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

మెండోర : తెలంగాణ విశ్వ విద్యాలయంలో బోటనీ సబ్జెక్టులో డాక్టరేట్ పట్టా (పీహెచ్‌డీ) అందుకున్న సావెల్ గ్రామానికి చెందిన మహిళ అధ్యాపకురాలు డాక్టర్ గుండేటి రేఖ నరేష్‌కు గ్రామ ప్రజలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు. సావెల్ గ్రామానికి చెందిన రేఖ డాక్టరేట్ పట్టా పొందటం చాల సంతోషంగా ఉందని గ్రామస్తులు అన్నారు.

పంట సాగుపై రైతులకు శిక్షణ ఏర్పాటు చేయాలి

రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడి



మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

నవతెలంగాణ-ముప్కాల్

'రైతునేస్తం' వీడియో కాన్ఫరెన్స్ మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ భీంగల్ డివిజన్ ఏడీఏ మల్లయ్య సమక్షంలో నిర్వహించినట్టు మండల వ్యవసాయాధికారి రాజ్ కుమార్ అన్నారు. భీంగల్ డివిజన్‌లోని ఏవో, ఏఈవోలకు వచ్చే ఖరీఫ్ సీజన్లో ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. రైతులకు అందుబాటులో ఉంటూ తగు సూచనలు, జాగ్రత్తలను అందించాలన్నారు. పంట సాగుపై రైతులకు శిక్షణ సమావేశాలు ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేసవి కాలంలో కూరగాయలు సాగు, పచ్చి రొట్ట ఎరువులు వాడకం, సమస్యాత్మక నేలల యాజమాన్యం తదితర అంశాలను తెలిపారు. వివిధ జిల్లాలకు చెందిన సాగు సమస్యలు సందేహాలపై శాస్త్రవేత్తలతో చర్చ కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో భీంగల్ డివిజన్ ఏవోలు రాజ్ కుమార్, మహేందర్, మాలిక్, నర్సయ్య ఏఈవోలు నిశికాంత్, అరుణ, రాజేశ్వర్, సాయి కృష్ణ, ఆలేఖ్య శ్రీలత, నిహారిక, సాయిరాం, తిరుమల, ప్రశాంత్, సాయి సచిన్ తదితరులు పాల్గొన్నారు.

మా పూర్తి మద్దతు మీకే.. అభివృద్ధికి సహకరించండి



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న ఎల్లారెడ్డిపల్లి రైతులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మా పూర్తి మద్దతు మీకే అందజేస్తామని గ్రామ అభివృద్ధికి సహకరించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డికి ఇందల్‌వాయి మండలంలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామ రైతులు కోరారు. మంగళవారం గ్రామానికి చెందిన పలువురు రైతులు ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డికి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి గ్రామంలోని బీటీ రోడ్డుకు నిధులను మంజూరు చేయాలని విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలుపు కోసం అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. మేము పూర్తి స్థాయిలో తమ మద్దతు ఉంటుందని వారు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ జి. నరేష్, డిసిసి డెలిగేట్ సుధాకర్, ఎన్ ఎస్ యుఐ రూరల్ కన్వీనర్ ఆశిష్, సీనియర్ నాయకులు కర్స మోహన్, సంతోష్ రెడ్డి, సిహెచ్.రాజన్న, కె.రాజిరెడ్డి, చిన్న గంగారెడ్డి, నాయిడి లింగం, కె. గంగారాం, షెంశెట్టి చిన్న రాజేశం, శెంశెట్టి రవి,శెంశెట్టి ప్రసాద్, గంట నర్సయ్య, శెంశెట్టి రంజిత్, షెంశెట్టి గోవర్ధన్,గంట సాయి కుమార్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15లోపే రైతు రుణమాఫీ



ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి పి.వినయ్‌రెడ్డి

నవతెలంగాణ - మాక్లూర్

ఆగస్టు 15 లోపే రైతులకు రైతు రుణ మాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆర్మూర్ నియోజక వర్గ ఇంఛార్జి పి. వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని అమ్రాద్, ముత్యం పల్లి, ఒడ్యాట్ పల్లి, మదన్ పల్లి, గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డినీ గెలిపించాలని ప్రచార కార్యక్రమంలో కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో వందరోజుల లోపే నాలుగు పూర్తి చేస్తూ మిగతా రెండు గ్యారెంటీలను కూడా పార్లమెంటు ఎలక్షన్ ముగిసిన వెంటనే ఇప్పిస్తామని అన్నారు. ఇదే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తాదని, రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన మొట్టమొదటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రైతులకే కాకుండా గృహ అవసరాల కోసం వినియోగించే పేద, మధ్యతరగతి కుటుంబాలకు కూడా 200 యూనిట్లు వాడుకునే వారికి కరెంటు ఉచితంగా ఇస్తున్నామని, గృహ అవసరాల కోసం వినియోగించే విద్యుత్ ఉచితం చేసిందని, సిలిండర్‌కు రూ. 500 ఇస్తున్నామని, రానున్న రోజులలో ఆర్మూర్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3500 ఇండ్లు మంజూరు చేస్తాడని తెలిపారు. గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని చెబుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు నీటి సదుపాయం, పాఠశాల గదిలోని చిన్నచిన్న రిపేర్లకు బాత్రూమ్లకు బడ్జెట్ మంజూరు చేసిందని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన కొన్ని రోజుల్లోనే ఇంత అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవి ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, జిల్లా కాంగ్రెస్ పంచాయతీరాజ్ అధ్యక్షులు గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డేగ పోశెట్టి, మాక్లూర్ సొసైటీ చైర్మన్ అశోక్, ఐసిడిఎంఎస్ డైరెక్టర్ ప్రస్తుత అమ్రాద్ సొసైటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూపాల్, మాజి సొసైటీ చైర్మెన్ దయాకర్ రావు, మాజి ఉప సర్పంచ్ రస మహేష్, మాజి ఎంపిటిసి పెంటయ్య, మాజి సర్పంచ్ శంకర్ గౌడ్, సతీష్, లచ్చన, సొసైటీ డైరెక్టర్ జగన్, సురేష్, ప్రభాకర్, రామకృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని నేరల్, చర్మల్ తాండాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మమ్మాయి సంజీవ్ యాదవ్, సొసైటీ చైర్మన్ సాయికుమార్, నీలరవి, గోపాల్, బాగ్యానాయక్ తదితరులున్నారు.



కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ఓపెన్ పరీక్షలకు 166 మంది విద్యార్థుల గైర్హాజర్

శుక్రవారం రోజున ఒకరికి బదులు ఒకరు పరీక్షలు రాసినట్లు సమాచారం

నవతెలంగాణ - కామారెడ్డి

జిల్లా వ్యాప్తంగా మంగళవారం జరిగిన ఓపెన్ 10వ, తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు 166 మంది విద్యార్థులు గైరాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఓపెన్ పరీక్షలకు 889 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా 760 మంది అభ్యర్థులు హాజరై 129 మంది అభ్యర్థులు గైరాజీర్ అయ్యారన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు 270 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 233 మంది అభ్యర్థులు హాజరై 37 మంది అభ్యర్థులు గైరాజీర్ అయ్యారనీ విద్యాశాఖ అధికారి రాజు ఆ ప్రకటనలో తెలిపారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం

- ఎండ తీవ్రత దృష్ట్యా వసతులు కల్పించాలి
- జిల్లా అదనపు కలెక్టర చంద్రమోహన్

నవతెలంగాణ-లింగంపేట్/నాగిరెడ్డిపేట్

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ చెప్పారు. మంగళవారం ఎల్లారెడ్డి, లింగంపేట్, నాగిరెడ్డిపేట్ మండలాల్లోని పలు కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ధాన్యంలో తేమ శాతాన్ని కొలిచి, తూకం చేసే ప్రక్రియను, తూకం యంత్రాలను, రికార్డులను పరిశీలించారు. కేంద్రంలో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే పరిష్కరించాలని నిర్వాహకులకు సూచించారు. వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా నాణ్యత ప్రమాణాలకనుగుణంగా ధాన్యం కొనుగోళ్ల చేసిన వెంటనే టాగ్ చేసిన రైస్ మిల్లులకు ధాన్యం తరలించాలని సీఈఓలకు, మానిటరింగ్ అధికారులకు సూచించారు. లీగల్ మెట్రాలజీ శాఖా కూడా తూకం యంత్రాలు సరిగా పనిచేస్తున్నాయా? పరిశీలించాలని, తూకంలో తేడా రాకూడదని అన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ.. కేంద్రాలలో నీడ, మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు వంటి మౌలిక వసతుల పట్ల ఆరా తీశారు. వడగాలులు వీస్తున్నందున రైతులకు ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించారు. ముందుగా ఎలారెడ్డి మండలంలోని శివనగర్, శబ్దాపూర్, లింగంపేట్ మండలంలోని శేట్‌పల్లి సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ధాన్యం సేకరణలో రైతులకు ఏ చిన్న ఇబ్బంది సైతం తలెత్తకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలిచ్చామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవసరం మేరకు లారీలను అందుబాటులో ఉంచాలని లారీ కాంట్రాక్టర్లను ఆదేశించామన్నారు. తరచూ మిల్లర్లతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ కేంద్రాల నుంచి ధాన్యం వచ్చిన వెంటనే దించుకొని, ట్రక్ షీట్ అందజేయాలని, లారీలను వెయిటింగ్‌లో పెట్టవద్దని, హమాలీలను అధిక సంఖ్యలో పెట్టుకోవాలని, ధాన్యం భద్రపరచుటకు స్థలం ఏర్పాటు చేసుకోవాలని సూచించామన్నారు. ఎక్కడా గన్నీ సంచుల కొరత రాకుండా ప్రతి రోజు మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా త్వరితగతిన టాబ్ ఎంట్రీ పూర్తి చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమచేయాలని ఆదేశించామన్నారు. అధికార యంత్రాంగం యావత్తు రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తూ, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పిస్తున్నామని చంద్రమోహన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం, లింగంపేట్ తహసీల్దార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

రూ.184 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం..

నాగిరెడ్డిపేట్ : జిల్లావ్యాప్తంగా రైతుల ఖాతాలో రూ.184 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని కామారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రమోహన్ స్పష్టం చేశారు. మంగళవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్‌తుమ్మెద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. వరిలో తేమను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా 1,32,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని దానికి సంబంధించి రైతుల ఖాతాలో ఇప్పటివరకు 184 కోట్ల రూపాయలు జమ చేసినట్లు ఆయన అన్నారు. నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు లక్ష్యముండగా ఇప్పటివరకు 1,32,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన చెప్పారు. రైతుల దగ్గర నుంచి ధాన్యం తూకం వేసిన రెండు రోజుల్లోనే రైతు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గత యాసంగి సీజన్ కంటే ఈ సంవత్సరం చాలా తొందరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, రైతులు కూడా ఒక నెల ముందే నాట్లు వేశారని, తద్వారా కొనుగోలు వేగవంతంగా జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. హమాలీల కొరత వల్ల కొంత రైతులకు ఇబ్బంది ఏర్పడుతుందని ఆయన అన్నారు. వరి ధాన్యం ట్రాన్స్‌ఫోర్ట్ చేయడానికి ఎన్ని లారీలు అయిన సరే తాము పంపించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. హమాలీల కొరత వల్ల కొద్దిగా ఆలస్యమైతుందని ఆయన వివరించారు. వర్షాకాలం రాకముందే ధాన్యమంతా కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. మే నెల చివరి వరకు కొనుగోలు కేంద్రాలు పూర్తవుతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కొందరు రైతులు తమకు అసైన్మెంట్ ల్యాండ్ ఉండడంతో తూకం వేయడానికి ఇబ్బందికరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాత పట్టా పుస్తకాలు ఉంటే సరిపోతుందని తద్వారా కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. నాగిరెడ్డిపేట్ మండల వ్యాప్తంగా రెండు సొసైటీల పరిధిలో 152 వేల క్వింటాళ్ల వడ్ల కొనుగోలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఏవో విజయ శేఖర్ సీఈఓ పవన్ ఉన్నారు.

సత్యనారాయణ వరి ధాన్యం డబ్బులు పడ్డాయా లేదా..?

వడ్లు తూకం వేసిన రెండు రోజులకే డబ్బులు పడుతున్నాయని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట మండలంలోని మాల్ తుమ్మెద ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి నేరుగా రైతు నంబరుకు ఫోన్ చేశారు. సత్యనారాయణ వడ్లు జోగావ్ కదా డబ్బులు పడ్డాయా లేదా అని అడిగారు. అదనపు కలెక్టర్ ఫోన్‌లో మాట్లాడగా.. రైతు 'సార్ డబ్బులు పడ్డాయి. మొన్ననే జోకాను రెండు రోజుల్లోనే డబ్బులు పడ్డాయి.' అని బదులిచ్చాడు.

జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం



ప్రచారం చేపడుతున్న నాయకులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వారు కోరారు. కార్యక్రమంలో లక్ష్మణ్, సంపత్, మన్నె వెంకటి, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

పదిలో విశ్వవికాస్ అపూర్వవిజయం



కీర్తి, భానుశ్రీ, రూప, వరుణ్, అఖిల్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విశ్వ వికాస్ హైస్కూల్ పది పరీక్షల్లో అపూర్వమైన విజయాన్ని సాధించిందని పాఠశాల ప్రిన్సిపాల్ సుస్మిత మీడియాతో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పది పరీక్ష ఫలితాల్లో 100 శాతం మొదటి డివిజన్‌లోనే ఉత్తీర్ణతను సాధించారని, కె.కీర్తి 10 జీపీఏ సాధించిందని అన్నారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో ఉత్తీర్ణతను సాధించుటకు అంకితభావంతో కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈ అద్భుతమైన విజయం ఉపాధ్యాయుల అంకితభావాన్ని ప్రతిబింభిస్తుందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కరెస్పాండంట్ అప్పారావు, విద్యార్థులు, అధ్యాపకులను అభినందిస్తు వారిని సత్కరించారు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పదిలో మెరిసిన సిద్ధార్థ విద్యార్థులు

నవతెలంగాణ-భిక్కనూర్



పట్టణంలోని సిద్ధార్థ విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. మండలంలోని ప్రైవేట్ విద్యా సంస్థలలో అత్యధికంగా 9.8 జీపిఎ మార్కులు సాధించినట్లు తెలిపారు. మొత్తం 17 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు 9.0పైన 4గురు విద్యార్థులు మార్కులు సాధించినట్లు తెలిపారు.

పదిలో విజ్ఞాన్ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-భిక్కనూర్



పట్టణంలోని విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విజయ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. పదవ తరగతిలో 34మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అలాగే 9.7 శివాని, 9.7 రహిత్య, 9.7 సిరివెన్నెల మార్కులు సాధించగా 9.0 కంటే ఎక్కువ మార్కులు 12 మంది విద్యార్థులకు వచ్చినట్లు తెలిపారు.

మోడల్ స్కూల్‌లో 11 మందికి 10/10

నవతెలంగాణ-సదాశివనగర్

మోడల్ స్కూల్ పదవ తరగతి ఫలితాల్లో 11మంది విద్యార్థులు 10/10 జీపిఎ సాధించి, 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. 98 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 98 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇందులో 10/10 జీపిఎ సాధించిన విద్యార్థులు ఎస్.మనోజ్ఞ, ఎం.మనోజ్‌కుమార్, ఏ.భవిత్‌కుమార్, బి.రుణాలిక, బి.ప్రణవి, సిహెచ్.వర్ష, ఓ.రీశ్మిత, ఏ.దీర్ఘ, కే.రిషస్వీ, ఏ.చందన, ఏ.శివలు సాధించారన్నారు. ఏ 1గ్రేడ్ 9.0. జీపిఎ నుంచి 10 జీపిఎ 50 మంది విద్యార్థులు, ఏ 2 గ్రేడ్ 40 మంది విద్యార్థులు, బి 1 గ్రేడ్ 4 మంది విద్యార్థులు, బి 2 గ్రేడ్ 2మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. అద్భుతమైన ఫలితాలు సాధించడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

చాముండేశ్వరి దేవి ఆలయాన్ని సందర్శించిన మాజీ ప్రభుత్వ విప్



మాజీ విప్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని శ్రీ చాముండేశ్వరి దేవాలయాన్ని మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మంగళవారం సందర్శించారు. ఆలయంలో అమ్మ వారికి పలు పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ విప్ గంపగోవర్ధన్ మాట్లాడుతూ ఆలయం అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఆలయం పరిధిలోని బోరు ఫ్లాస్టింగ్ కోసం తన వంతు సహాయంగా రూ.20000 అందజేశారు. అనంతరం మాజీ ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్‌ను ఆలయం కమిటీ సభ్యులు, నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గండ్ర మధుసూదన్ రావు, ఎంపీపీ కానుగంటి శారద నాగరాజు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచాల శేఖర్, ఎంపిటిసి సభ్యులు కడారి రమేష్, గజవాడ శ్రీకాంత్, పాలకుర్తి శేఖర్, ఆసంశెట్టి పోచయ్య, మన్నె సాయిరెడ్డి, బుర్రి రవి, చిట్యాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు న్యాయం చేస్తాం

- జిల్లామార్కెట్ కమిటీ అధికారి గంగుబాయి

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి మార్కెట్ కమిటీ లో నిల్వ ఉంచుకున్న ధాన్యానికి సంబంధించి ఏడుగురు రైతులు హైకోర్టుకు వెళ్లడంతో వాటి వివరాలు పరిశీలించడానికి మంగళవారం మార్కెట్ కమిటీ అధికారి గంగుబాయి మార్కెట్ కమిటీని సందర్శించి రికార్డుల పరిశీలించారు. గత 15 రోజుల నుండి మార్కెట్ కమిటీ సెక్రటరీ విధులకు రావడంలేదని రైతులు మార్కెట్ కమిటీ ముందు రెండు రోజుల నుండి ధర్నా నిర్వహించడంతో మంగళవారం సెక్రటరీ తో పాటు జిల్లా అధికారి గంగుబాయి మార్కెట్ కమిటీకి చేరుకోగానే నిర్వహించుకున్న టువంటి రైతులు మార్కెట్ కమిటీకి చేరుకున్నారు. గతంలో జరిగిన అవకతవకలను ఎంక్వయిరీ చేసి అర్హులైన రైతులకు తగిన న్యాయం చేస్తామని పేర్కొన్నారు గతంలో ఉన్న సెక్రటరీ సస్పెండ్ చేయడం నూతనంగా వచ్చినటువంటి సెక్రెటరీ రైతుల వద్ద ధాన్యాన్ని స్వీకరించి రసీదులు ఇవ్వకపో వడంతో రైతులు రసీదులు ఇవ్వాలని కోరినట్టు తెలిపారు. తమ ధాన్యాన్ని తమకు ఇవ్వకపోవడం వలన నష్టపోవడం జరిగిందన్నారు. కోర్టుకెళ్లటువంటి రైతులు నిలవంచుకున్న ధాన్యానికి సకాలంలో రుణం చెల్లించకపోవడం ఆలస్యమైందని దానికి సంబంధించి మార్కెట్ కమిటీ సెక్రటరీ ఎటువంటి రసీదులు ఇవ్వకుండానే మా ధాన్యాన్ని సీజ్ చేసినట్టు తెలిపారు. దానికి సంబంధించి హైకోర్టు ద్వారా మా రుణం చెల్లించడానికి రెడీగా ఉన్నామని అధికారులకు తెలిపినప్పటికీ అధికారులు రాజకీయాలకు అతీతంగా పని చేయకుండా రాజకీయంగా ప్రలోభాలకు గురై మమ్మల్ని ఇబ్బంది చేస్తున్నారని రైతుల వాపోయారు.



విచారణ చేపడుతున్న అధికారి

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ వహీద్ మాట్లాడుతూ అవకతవకలు జరిగాయని నా మీద ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆరోపణలు నిజమైతే నా మీద చర్య తీసుకోవచ్చని పేర్కొన్నారు ఏది ఏమైనాప్పటికీ రైతులకు సత్వరమే న్యాయం చేయాలని లేనియెడల మా ధాన్యాన్ని మేము తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎటువంటి రసీదులు ఇవ్వకుండా కాలయాపన చేయడంపై మండిపడ్డారు. ఈ విషయంపై జిల్లా అధికారి గంగుబాయి వివరణ కోరగా గతంలో రుణాలు తీసుకున్నటువంటి వారు వారి వివరాలు తెలపవలసిందిగా కోరామని వారు ఇవ్వడం లేదని పేర్కొన్నారు, వారికి డబ్బులు చెల్లించినట్లుగా రసీదులు కూడా లేవని పేర్కొనడం గమనార్హం. ఏది ఏమైనా అప్పటికి రైతులకు సత్వరమే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు సెక్రెటరీ శ్రీనివాస్ వ్యవహార శైలిపై జిల్లా అధికారి గంగుబాయి మీనమేషాలు లెక్కించడం , విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం దాటవేయడం జరిగింది

పది ఫలితాల్లో విజ్ఞాన జ్యోతి విజయ యాత్ర

- టెన్ జిపిఎస్ సాధించిన వైష్ణవి



విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని విజ్ఞాన జ్యోతి ఉన్నత పాఠశాల పదోతరగతి ఫలితాల్లో టాపర్ గా నిలిచింది. పాఠశాలకు చెందిన విద్యార్థి వైష్ణవి టెన్ జిపిఏ సాధించింది. పాఠశాలకు చెందిన 19 విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవ్వగా 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గుండోజి దేవేందర్ తెలిపారు. వైష్ణవి 10 జిపిఏ సాధించగా, శృతి 9.8 జిపిఏ, భువన చంద్రిక, అశ్విత్, శ్రీమాన్, సాత్విక 9.7 జిపిఏ సాధించినట్లు తెలిపారు. గణేష్ 9.5 జీపీఏ సాధించగా మొత్తంగా 14 మంది విద్యార్థులు 9 కంటే ఎక్కువ జీపీఏ సాధించినట్లు ఆయన వివరించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం తరపున అభినందించారు. 9.5 కంటే ఎక్కువ జీపీఏ తో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను శాలువా, మెమొంటోతో అభినందించారు. ఇంతటి మంచి ఉత్తీర్ణత, విజయాన్ని సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి పాఠశాల యాజమాన్యం తరపున అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సౌమ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణవేణి, బ్రిలియంట్ గ్రామర్ పాఠశాలలకు ర్యాంకులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల ,బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ రవికాంత్, కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు 94శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ మీనాజ్, డైరెక్టర్ విజయకర్తన్ తెలిపారు.

సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



డీఈవోను కలిసిన విద్యార్థులు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

2023-24 విద్యా సంవత్సరంలో శ్రీ చైతన్య స్కూల్ నిజామాబాద్(గూపన్ పల్లి) బ్రాంచ్-1 లో మొత్తం 123 విద్యార్థులలో 17 విద్యార్థులు 10/10 జీపిఏ సాధించారు. 49 విద్యార్థులు 9 జీపిఏ పైన, 100 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంలో 10/10 జీపిఏ సాధించిన విద్యార్థులందరిని డిఇఓ దుర్గా ప్రసాద్ అభినందించారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థల జి.ఎం నాగేందర్, చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అందుకుగాను సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ ఘన విజయానికి సహకరించి మార్గదర్శనం చూపించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఏజిఎం జితేందర్, కోఆర్డినేటర్ నరేందర్, ప్రిన్సిపల్ హుస్సేన్, అకాడమిక్ డీన్ ఈశ్వర్, ఐపిఎల్ ఇంచార్జ్ శివకుమార్, సి ఇంచార్జ్ రాజు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలను తెలిపారు.

పది ఫలితాల్లో మిసిమి విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని మిసిమి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాల నుండి 17 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బాలే రవీందర్ తెలిపారు. పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు పోతు మని వర్ధన్, మల్లం రుషిక 9.8 జీపిఏ సాధించి పాఠశాల టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు. సోమ అనుష్క, అల్ఫియా 9.5 జిపిఎస్ సాధించినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషిచేసిన అధ్యాపక బృందానికి, విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

మండలంలో 404 మంది విద్యార్థులు పాస్

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మంగళవారం రోజు విడుదలైన పది ఫలితాలలో నాగిరెడ్డి మండలంలో 40 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు విద్యాశాఖాధికారి వెంకటేశం తెలిపారు. 446 విద్యార్థులకు గాను 404 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్లు 40 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా 9058 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు ఆయన తెలిపారు. గురుకుల పాఠశాలలో చదివిన కేటావత్ అరవింద్ 9.8 మార్కులు సాధించిన మండల్ టాపర్గా నిలిచినట్లు ఆయన తెలిపారు రెండో స్థానంలో గోపాల్పేట్ మోడల్ స్కూల్ కు చెందిన నబిల్ నిలిచినట్లు ఆయన తెలిపారు.

మార్కెట్ కమిటీ అధికారులపై ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా డెలిగేట్ ఎంపీటీసీ కొట్ట మనోహర్ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ గతంలో రెండో పర్యాయాలు మార్కెట్ కమిటీ చైర్మన్ల గా డ్విటిసి శంకర పటేల్ పని చేశారని తీసుకున్నటువంటి రుణానికి సమయం ప్రకారం రుణం చెల్లించకుండా అధికారులపై ఆరోపణలు చేయడం, అధికారుల అడిగిన నివేదికలు అందగజేయక పోవడం, కావాలని మార్కెట్ కమిటీ అధికారులకు గందరగోళం గురి చేస్తున్నారని ఆరోపించారు అర్హులైన రైతులకు తప్పకుండా న్యాయం చేసే విధంగా కృషి చేస్తామన్నారు విలేకరు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్, సీనియర్ నాయకులు షాహిద్, బర్ల మధు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలి

- జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధి అధికారుల సమావేశంలో కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-కామారెడ్డి(సంగారెడ్డి)

ఎన్నికల విధుల పట్ల అన్ని శాఖల అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలని ఆయా అధికారులకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సాధారణ పరిశీలకులు గోపాల్ జి.తివారి, వ్యయ పరిశీలకులు మోతిలాల్ ఎస్ షీటే, కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, లతో కలిసి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అవి వివిధ శాఖల అధికారులతో ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నియోజకవర్గ పరిధిలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పోలింగ్ స్టేషన్లో వివరాలు రూట్ మ్యాప్ లో ఓటర్ల వివరాలను కలెక్టర్ అధికారులకు వివరించారు. శత శాతం పోలింగ్ జరిగేందు కోసం స్వీప్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఓటరు చైతన్య కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని క్రిటికల్ పోలింగ్ స్టేషన్లో మ్యాప్ వివరాలు గ్రీవెన్స్ కమిటీ వివరాలు చెక్పోస్టుల వివరాలు ఎస్ ఎస్ టి , వి ఎస్ టి ,ఎఫ్ ఎస్ టి టీం ల వివరాలు ఆయా టీమ్ల ద్వారా జరుగుతున్న తనిఖీలు చేపట్టిన కార్యక్రమాల వివరాలు ఈ సందర్భంగా సమీక్షించారు. ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు . సి విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సువిధ యాప్ ద్వారా వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు టోల్ ఫ్రీ నెంబర్ వచ్చే ఫిర్యాదులను నిర్ణిత వ్యవధిలో పరిష్కరించాలన్నారు. ఎం సి ఎం సి ద్వారా ఎన్నికలలో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చెయ్యమన్నట్లు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చెయ్యడం జరుగుతుందన్నారు . ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి సమస్యలు లేకుండా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో సంగారెడ్డి ఎస్పీ రూపేష్ ,కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ , అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ నోడల్ అధికారులు , ఏ ఆర్ ఓ లు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు